

SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం



ఆదివారం, 09 మార్చి 2025

# వివేకా హత్య కేసులో సాక్షుల మరణాలపై అనుమానాలు ఉన్నాయి



* వరుస మరణాలపై పూర్తి స్థాయి దర్యాప్తు చేయిస్తాం
* అప్రూవర్ గా మారిన దస్తగిరిని చంపడానికి గతంలో ప్రయత్నించారు
* లా అండ్ ఆర్డర్ పై ప్రజలకు నమ్మకం కలిగేలా చర్యలు తీసుకుంటాం
* క్రిమినల్ మైండ్ సెట్ ఉన్న వ్యక్తి జగన్
* ఆయన్ను వ్యతిరేకించారని తల్లి, చెల్లినే వేధించారు
* పండగ వాతావరణంలో జనసేన ఆవిర్భావ సభను నిర్వహిస్తాం
* కాకినాడలో కంట్రోల్ రూమ్ ను ప్రారంభించిన పార్టీ పీఏసీ ఛైర్మన్, మంత్రి నాదెండ్ల మనోహర్

శతఘ్ని న్యూస్: మాజీ మంత్రి వైఎస్ వివేకానందరెడ్డి హత్య కేసులో కీలక సాక్షుల వరుస మరణాలు అనేక అనుమానాలకు తావిస్తున్నాయని రాష్ట్ర ఆహార, పౌరసరఫరాల శాఖ మంత్రి, జనసేన పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్ శ్రీ నాదెండ్ల మనోహర్ గారు అన్నారు. డ్రైవర్ ఆదినారాయణ, భారతి గారి తండ్రి ఈ.సి.గంగిరెడ్డి మరణాల నుంచి తాజాగా వాచ్ మెన్ రంగన్న మరణం వరకు జరిగిన ఆరు మరణాలపై అన్ని కోణాల్లో దర్యాప్తు చేయిస్తామని చెప్పారు. ఒక హత్యను కప్పిపుచ్చడానికి జరుగుతున్న వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయని, 2019 నుంచి జరిగిన వరుస మరణాలపై ఆరా తీస్తామన్నారు. మార్చి 14 జనసేన పార్టీ ఆవిర్భావ సభ పర్యవేక్షణ కోసం కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ను శనివారం శ్రీ నాదెండ్ల మనోహర్ గారు ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ... "మాజీ మంత్రి వివేకానందరెడ్డి గారి హత్య కేసులో సాక్షులుగా ఉన్న వ్యక్తుల వరుస మరణాలు ఆందోళన కలిగిస్తున్నాయి. రెండు, మూడేళ్లలో ఆరుగురు చనిపోవడం పలు అనుమానాలకు తావిస్తోంది. వివేకాను హత్య చేసి రాజకీయంగా వాడుకోవడానికి, ఆ నిందను శ్రీ చంద్రబాబు గారిపై మోపారు. హత్య కేసును విచారించడానికి వచ్చిన సీబీఐ అధికారులపై దాడులు చేసి భయభ్రాంతులకు గురిచేశారు. అప్రూవర్ గా మారిన దస్తగిరిని చంపడానికి ప్రయత్నించారు. క్రిమినల్ మైండ్ సెట్ ఉన్న వ్యక్తి ఏ విధంగా వ్యవహరిస్తారో వివేకానందరెడ్డి హత్యే ఒక ఉదాహరణ. ఒక హత్యను కప్పిపుచ్చడానికి ఆరు అనుమానాస్పద మరణాలు సంభవించాయి. ఈ ఆరుగురు సాక్షుల మరణాల వెనుక ఉన్న కారణాలను త్వరలోనే ప్రజల ముందు పెట్టి లా అండ్ ఆర్డర్ పై అందరికీ నమ్మకం కలిగేలా చేస్తాం.




* హత్యల్లో పోటీ పడలేం

ఈ రోజు అంతర్జాతీయ మహిళా దినోత్సవం. తల్లిగా... సోదరిగా... భార్యగా... కుటుంబంలో ఇలా ఎన్నో బాధ్యతలు మోస్తున్న మహిళామూర్తులను గౌరవించుకునే రోజు. ఐదేళ్లు ముఖ్యమంత్రిగా చేసిన వ్యక్తి తన తల్లి, చెల్లిని ఆస్తుల కోసం ఎలా వేధిస్తున్నారో మనకు తెలుసు. వివేకానంద రెడ్డి హత్య కేసులో న్యాయం చేయాలని తిరిగిన డాక్టర్ సునీత గారిపై ఎంత దాష్టీకానికి ఒడిగట్టారో మనం చూశాం. ఎవరూ ఆయన్ని వ్యతిరేకించకూడదు. వ్యతిరేకిస్తే కుటుంబ సభ్యులనైనా వదిలిపెట్టరు. ఎంత దుర్మార్గానికైనా ఒడిగడతారు. వాళ్లతో మనం అభివృద్ధిలో పోటీ పడగలం... సంక్షేమంలో పోటీపడగలం తప్ప హత్యల్లో పోటీ పడలేము.

* ఎన్నో అడ్డంకులు సృష్టించారు

వైసీపీ అధికారంలో ఉనప్పుడు జనసేన పార్టీ కార్యక్రమాలు నిర్వహించుకోవాలంటే అనేక అడ్డంకులు సృష్టించేవారు. స్థలం ఇచ్చే రైతులను బెదిరించేవారు. సభకు హాజరుకాకుండా నాయకులను హౌస్ అరెస్టులు చేసేవారు. ఇప్పటంలో 22ఏ పేరుతో భూములు తీసుకున్నారు. ప్రజా సమస్యలు తెలుసుకోవాలని విశాఖలో జనవాణి నిర్వహించడానికి వెళ్తే మూడు రోజులు హోటల్లో నిర్బంధించారు. ఇప్పుడు ఆవిర్భావ సభపై తన సొంత ప్రచార మాధ్యమాల్లో బురదజల్లేలా ప్రయత్నాలు చేస్తున్నారు. వారి ప్రయత్నాలను మనందరం కలిసికట్టుగా తిప్పికొట్టాలి. క్షేత్రస్థాయిలో నిస్వార్థంగా పనిచేసే జన సైనికులు, వీర మహిళలకు ఆవిర్భావ దినోత్సవం ఒక పండగ రోజు. ముఖ్యంగా స్వార్థం లేని నాయకుడిని గెలిపించుకున్న పిఠాపురం ప్రజలకు కృతజ్ఞతలు తెలపడానికి ఈ సభ ఉపయోగపడుతుంది. రాష్ట్రం చాలా ఆర్థిక ఇబ్బందుల్లో ఉంది. ఎన్ని ఆర్థిక ఇబ్బందులు ఉన్నా అభివృద్ధిలో ముందుకు నడిపిస్తున్నాం. సభ పర్యవేక్షణ కోసం కాకినాడలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ఒక మీడియా సెంటర్ లా పనిచేస్తుంది. ప్రతి రోజు చేసే కార్యక్రమాలను ఇక్కడ నుంచి మీడియాకు వివరిస్తాం. ఏపీ, తెలంగాణ రాష్ట్రాల నుంచే కాకుండా ఇతర దేశాల నుంచి అభిమానులు పెద్ద సంఖ్యలో ఈ సభకు తరలివస్తారు. వారందరికీ ఎలాంటి ఇక్కట్లు కలగకుండా సభ నిర్వహణకు చర్యలు తీసుకుంటున్నాం. పార్టీ అధికారంలోకి వచ్చిన తరువాత జరగబోయే తొలి ఆవిర్భావ సభను విజయవంతం చేసే బాధ్యత మనందరిపై ఉంది. సభ నిర్వహణకు ఇప్పటికే 14 కమిటీలు నియమించి దిశానిర్దేశం చేశామ'ని అన్నారు. ఈ కార్యక్రమంలో శాసనమండలిలో ప్రభుత్వ విప్ పిడుగు హరిప్రసాద్, కాకినాడ పార్లమెంట్ సభ్యులు తంగెళ్ళ ఉదయ్ శ్రీనివాస్, శాసనసభ్యులు పంతం నానాజీ గారు, శ్రీమతి లోకం మాధవి గారు, అరవ శ్రీధర్, నిమ్మక జయకృష్ణ, బత్తుల బలరామకృష్ణ, పత్సమట్ల ధర్మరాజు, సుందరపు విజయ్ కుమార్, సివిల్ సప్లైస్ కార్పొరేషన్ ఛైర్మన్ తోట సుధీర్, కుడా ఛైర్మన్ శ్రీ తుమ్మల బాబు గారు, కాపు కార్పొరేషన్ ఛైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు, మాజీ ఎమ్మెల్యే పెండెం దొరబాబు తదితరులు పాల్గొన్నారు.

* సభాస్థలి పరిశీలన

అంతకుముందు పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ వేదికగా జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోవత్సవం ఏర్పాట్లను నాదెండ్ల మనోహర్, పిడుగు హరిప్రసాద్ పరిశీలించారు. ప్రధాన వేదిక, డీజోన్, వీరమహిళలు, మీడియా కోసం ఏర్పాటు చేసిన గ్యాలరీలను పరిశీలించారు. సభకు హాజరయ్యే ఏ ఒక్కరికి ఇబ్బంది కలగకుండా చూడాలని నాయకులకు సూచించారు. పార్టీ కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ కళ్యాణం శివ శ్రీనివాస్ కి పలు సూచనలు చేశారు.

* వీర మహిళలకు చిరు సత్కారం

అంతర్జాతీయ మహిళ దినోత్సవం సందర్భంగా కాకినాడలో పర్యటిస్తున్న మనోహర్, పి. హరిప్రసాద్, కాకినాడ రూరల్ ఎమ్మెల్యే పంతం నానాజీ ఆధ్వర్యంలో పార్టీ కోసం క్షేత్ర స్థాయిలో కష్టపడిన వీర మహిళలను సత్కరించారు. వారికి శాలువాలు కప్పి గౌరవించారు.

# నెల్లిమర్ల ఎమ్మెల్యే లోకం మాధవితో జేఎస్పీ గ్లోబల్ టీం జూమ్ సమావేశం



శతఘ్ని న్యూస్: జేఎస్పీ గ్లోబల్ టీం ఆధ్వర్యంలో మార్చి 8 శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా ప్రపంచవ్యాప్తంగా ఉన్న జేఎస్పీ గ్లోబల్ టీమ్ వీర మహిళలు, జనసేన మొదటి మహిళా ఎమ్మెల్యే అయిన నెల్లిమర్ల నియోజకవర్గానికి చెందిన జనసేన పార్టీ ఎమ్మెల్యే శ్రీమతి లోకం మాధవితో జూమ్ సమావేశం నిర్వహించారు. ఈ మీటింగ్లో యుకె, కెనడా, ఆస్ట్రేలియాల నుండి జేఎస్పీ గ్లోబల్ టీం వీరమహిళలు పాల్గొన్నారు. ఈ సమావేశంలో వివిధ దేశాలకు చెందిన ఎన్ఆర్ఐ వీర మహిళలు టీం సభ్యులు పాల్గొని, మొట్టమొదటి జనసేన మహిళా ఎమ్మెల్యేగా విజయం సాధించిన శ్రీమతి లోకం మాధవికి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా లోకం మాధవి మాట్లాడుతూ ఆమె ఈ మీటింగ్లో పాల్గొనడం చాలా ఆనందంగా భావించారు మరియు ప్రపంచవ్యాప్తంగా ఉన్న అన్ని మహిళలకు తన అభినందనలు మరియు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం మహిళా సాధికారికతపై చర్చ జరిగింది. మహిళలు తమ కాళ్లపై నిలబడేలా గ్రామాల్లో మహిళలకు సహకారం అందించేందుకు పనిచేయాలని ఎన్ఆర్ఐ వీర మహిళలను లోకం మాధవి సూచించారు. ఈ అంశానికి అవసరమైన సహాయ సహకారాలు ప్రభుత్వం నుండి అందించేలా కృషి చేస్తామని, అలాగే, ఎన్ఆర్ఐలు జనసేన పార్టీని గ్రామస్థాయిలో బలపరిచేందుకు తమ వంతు కృషి చేయాలని ఆమె పలు సూచనలు ఇవ్వగా ఎన్నారై వీరమహిళలు తప్పకుండా తమవంతు కృషి చేస్తామని తెలిపారు.



SRI TV

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025




## జనసేన ఆవిర్భావ సభా ప్రాంగణంలో ఏర్పాట్ల పరిశీలన



శతఘ్ని న్యూస్: పిఠాపురంలో ఈ నెల 14వ తేదీన నిర్వహించే జనసేన పార్టీ ఆవిర్భావ సభ ఏర్పాట్లపై సభా ప్రాంగణంలో పార్టీ రాజకీయ వ్యవహారాల కమిటీ ఛైర్మన్, రాష్ట్ర పౌర సరఫరాల శాఖ మంత్రి శ్రీ నాదెండ్ల మనోహర్ గారు పరిశీలన చేశారు. శనివారం సాయంత్రం ఆ ప్రాంగణానికి వెళ్లి ఏర్పాట్లపై కార్యక్రమాల నిర్వహణ కమిటీ ఛైర్మన్ శ్రీ కళ్యాణం శివ శ్రీనివాస్, ఇతర సభ్యులతో సమీక్ష చేశారు. సభకు హాజరయ్యే ఏ ఒక్కరూ ఇబ్బందిపడకూడదని, అందుకు తగిన విధంగా ఏర్పాట్లు చేయాలని దిశా నిర్దేశం చేశారు. ఈ సమీక్షలో శాసన మండలిలో ప్రభుత్వ విప్ శ్రీ పిడుగు హరిప్రసాద్ గారు, శాసన సభలో ప్రభుత్వ విప్ శ్రీ అరవ శ్రీధర్ గారు, ఎమ్మెల్యే శ్రీ పత్సమట్ల ధర్మరాజు గారు, పార్టీ నేతలు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరించిన డాక్టర్.యుగంధర్ పొన్న

శతఘ్ని న్యూస్: గంగాధర నెల్లూరు నియోజకవర్గం, ఎస్.ఆర్.పురం మండలం, పుల్లూరు క్రాస్ శ్రీ సత్య సద్గురు సాయిబాబా మందిరంలో మార్చి 14న జరగనున్న 12వ జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ను ఆవిష్కరించిన సందర్భంలో ఏపీ మాల వెల్ఫేర్ ఫైనాన్స్ కార్పొరేషన్, స్టేట్ డైరెక్టర్ మరియు గంగాధర నెల్లూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇన్చార్జ్ డాక్టర్ యుగంధర్ పొన్న ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.ఆర్ పురం మండల అధ్యక్షులు చిరంజీవి, ఉపాధ్యక్షులు చార్లెస్ చంద్రశేఖర్, మండల ప్రధాన కార్యదర్శి శ్రీనివాసులు, మండల కార్యదర్శి సోము, మండల సంయుక్త కార్యదర్శులు జాఫర్, ఖాదర్, జిల్లా సంయుక్త కార్యదర్శి రాఘవ, నియోజకవర్గ బీసీ సెల్ అధ్యక్షులు మాదాసి వెంకటేష్, నియోజకవర్గ యువజన ప్రధాన కార్యదర్శి అన్నామలై, మరియు జనసేన పార్టీ నాయకులు వజ్రవేలు తదితరులు పాల్గొన్నారు.



## భారతీయ జనతా పార్టీ నాయకుల ఆత్మీయ సమావేశం



శతఘ్ని న్యూస్: ఉరవకొండ, మండల కేంద్రంలోని స్థానిక వాసవి కళ్యాణమండపం నందు భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు కొనకొండ్ల రాజేష్ ఆధ్వర్యంలో సీనియర్ నాయకులు, కార్యకర్తలు, భారతీయ జనతా పార్టీ అభిమానుల మధ్య ఆత్మీయ సమావేశం నిర్వహించారు. అనంతపురం జిల్లా అధ్యక్షులు రాజేష్ మాట్లాడుతూ భారతీయ జనతా పార్టీ దేశంలో అభివృద్ధి, సంక్షేమం మెండుగా ఉన్నాయని తెలిపారు. ప్రధానమంత్రి మోడీ ఆధ్వర్యంలో దేశం ఉన్నత స్థాయిలో ఎదుగుతుంది అని కొనియాడారు. అనంతరం హైకమాండ్ జిల్లా స్థాయి, మండల స్థాయి కమిటీలు మార్చాలని ఆదేశించడంతో ప్రస్తుత మండల అధ్యక్షులైన ఎస్ వన్నూరు స్వామి పదవికాలం ముగిసిందని వన్నూరుస్వామి పడిన కష్టానికి మేము గుర్తించామని వన్నూరుస్వామిని త్వరలో జిల్లా స్థాయి క్యాడర్ కల్పిస్తామని తెలియజేసారు. అనంతరం సాధారణ కార్యకర్తగా మొదలై బెలుగుప్ప మండల అధ్యక్షుడిగా ఏకగ్రీవంగా పూజరి మధును సీనియర్ నాయకులు ఎన్నుకోవడం జరిగింది. అనంతరం నూతన మండల అధ్యక్షులు పూజారి మధు మాట్లాడుతూ నాకు అప్పగించిన బాధ్యతలు పార్టీ సక్రమంగా నిర్వర్తిస్తానని పార్టీ నుండి ఎలాంటి లాభాపేక్ష ఆశించకుండా పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని, పార్టీ కోసం, ప్రజల కోసం అహర్నిశలు కష్టపడతానని కార్యకర్తలకు ఎల్లప్పుడు అందుబాటులో ఉంటానని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో భారతీయ జనతా పార్టీ ఎస్టీ మోర్చా జిల్లా నాయకులు వెంకటేశ్ నాయక్, సీనియర్ నాయకులు మాజీ అధ్యక్షులు వన్నూరు స్వామి, జేష్ట నాయకులు మనోహర్, జి. సుంకన్న, రామలింగ, గోబ్రియా నాయక్, తునకల వెంకటేష్,అభి, రాజేష్, గోపాల్, మరియు కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి



శతఘ్ని న్యూస్: అమలాపురం, దేశ ప్రగతికి మహిళల భాగస్వామ్యం చాలా ముఖ్యం అని మహిళా కళాశాలల కరెస్పాండెంట్ గణేశుల బ్రహ్మానందం అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, శ్రీ కృష్ణ దేవరాయ మహిళా జూనియర్ కళాశాల మరియు సర్ డాక్టర్ రావు బహదూర్ రఘుపతి వెంకటరత్నం నాయుడు మహిళా డిగ్రీ కళాశాలలో పనిచేస్తున్న మహిళా అధ్యాపకులను, బోధనేతర సిబ్బందిని దుశాలువతో సత్కరించారు. ఈ కార్యక్రమానికి కళాశాల ప్రిన్సిపాల్ గంధం శ్రీరామ మూర్తి అధ్యక్షత వహించగా, కార్యక్రమంలో కళాశాల డైరెక్టర్ జగతా సురేష్, గణేశుల సతీష్, గుర్రం మహేష్, పితాని గోపాల కృష్ణ, కుసుమ నాగేంద్ర, పోలిశెట్టి ప్రసాద్, వంగా విశాల, ఆకుల దుర్గ, మోరంపూడి గీతాంజలి, దార్ల విజయ, పోలిశెట్టి మౌనిక తదితరులు పాల్గొన్నారు.

## 136వ వారం శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయం




శతఘ్ని న్యూస్: పిఠాపురం, జనసేన పార్టీ అధినేత మరియు ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రివర్యులు కొణెదల పవన్ కళ్యాణ్ పిలుపు, ప్రజాసేవ స్ఫూర్తితో, నాటి జిల్లా జనసేన అధ్యక్షుడు మరియు నేటి ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర మంత్రివర్యులు కందుల దుర్గేష్ చేతులపై ప్రారంభించిన శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయ సదుపాయ కేంద్రం కార్యక్రమం పిఠాపురంలో ఘనంగా జరిగింది. తూర్పుగోదావరి జిల్లా జనసేన కార్యదర్శి మరియు సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు, జనసేన నాయకులు జ్యోతుల శ్రీనివాసు ఆధ్వర్యంలో ప్రతి శనివారం పిఠాపురం పశువుల సంత వద్ద రైతులకు ఉచితంగా అన్నపానీయ సేవలు అందించడానికి ఏర్పాట్లు చేయబడ్డాయి. శనివారం 650 మందికి ఉచితంగా అన్నపానీయ సేవలు అందించారు. ఇందులో రైతులు, పశువుల బేరాల మధ్యవర్తులు, వివిధ హాస్పిటల్స్ కు వచ్చిన ఔట్ పేషెంట్లు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం నగర జనసేన నాయకులు అయిన అల్లంకిషోర్, జ్యోతుల సీతరాంబాబు, నురుకుర్తి చంద్రశేఖర్, జ్యోతుల నాని, విప్పర్తి శ్రీను తదితరులు ఆహారపానీయ వడ్డనలో పాల్గొని రైతులకు తమ సేవలను అందించారు. శ్రీమతి డొక్కా సీతమ్మ అన్నపానీయసదుపాయ కేంద్రం ద్వారా శ్రమశక్తి ద్వారా రైతులకు, పశువుల బేరాల మధ్యవర్తులకు, పేషెంట్లకు భోజన వసతి అందిస్తున్న సాయిప్రియ సేవాసమితి వ్యవస్థాపక అధ్యక్షులు మరియు జిల్లా జనసేన పార్టీ కార్యదర్శి జ్యోతుల శ్రీనివాసు చరవాణి ద్వారా అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమం సామాజిక సేవకు అంకితమైన విధంగా సాగిన పద్ధతులలో, సాయిప్రియ సేవాసమితి 136వ వారం కూడా స్వచ్ఛందంగా సేవలు అందించింది.

## రెల్లి మహిళా కార్మికులకు సన్మానం మరియు చీరలు పంపిణీ

శతఘ్ని న్యూస్: శ్రీకాళహస్తి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శ్రీకాళహస్తి నియోజకవర్గ జనసేన పార్టీ ఇంఛార్జి శ్రీమతి వినుత కోటా శ్రీకాళహస్తి పట్టణంలోని వారి నివాసం వద్ద శ్రీకాళహస్తి మున్సిపాలిటీ లో పనిచేస్తున్న మహిళా రెళ్ళీ కార్మికులకు సన్మానం చేసి, ప్రతి ఒక్కరికీ చీరలు పంపిణీ చెయ్యడం జరిగింది. మున్సిపాలిటీ కార్మికులు, పార్టీ వీర మహిళలతో కలిసి కేక్ కట్ చేశారు. వారికి అల్పాహారం అందించారు. అనంతరం వినుత కోటా మాట్లాడుతూ ప్రతి రోజూ ప్రజల కోసం పని చేస్తూ, గౌరవం గుర్తింపుకు నోచుకోని మున్సిపాలిటీ రెల్లి కార్మికులను సన్మానించి గౌరవించడం ఆనందంగా ఉందని తెలిపారు. వారి కోసం స్వయంగా షాపింగ్ చేసి చీరలు కొని ఇవ్వడం సంతోషాన్నిచ్చిందని, జనసేన పార్టీలో ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ మహిళలకు ప్రత్యేక గుర్తింపు, గౌరవం ప్రాధాన్యత ఇస్తారని, మహిళా రెల్లి కార్మికుల సమస్యలను తప్పక పవన్ కళ్యాణ్ దృష్టికి తీసుకుని వెళ్లి పరిష్కరిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా మహిళలు మాట్లాడుతూ ఎన్ని ప్రభుత్వాలు మారిన తమ కష్టాలు తీరడం లేదని, తమని గుర్తించి, గౌరవించి, సన్మానించి, తమ కోసం ప్రత్యేకంగా చీరలు కొని ఇవ్వడం సంతోషంగా ఉందని వినుతకి ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో వీర మహిళలు భాగ్య లక్ష్మి, శారద, రాజ్య లక్ష్మి, లక్ష్మి, కవిత, పుష్ప, గాయత్రి, నిర్మల, నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025







## మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి

**డాక్టర్ కందుల ఆధ్వర్యంలో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు**

**వివిధ రంగాలలో ప్రతిభావంతులైన మహిళలకు సత్కారం**

శతఘ్ని న్యూస్: మహిళా సాధికారతతోనే దేశాభివృద్ధి సాధ్యం అని విశాఖ దక్షిణ నియోజకవర్గ ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ అన్నారు. శనివారం అల్లిపురం నెరేళ్ల కోనేరు వద్ద దక్షిణ నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా, అంతరిక్షంలో ఉన్న సునీతా విలియమ్స్ క్షేమంగా భూమికి తిరిగి రావాలని ప్రార్థనలు చేశారు. అనంతరం, వివిధ రంగాలలో ప్రతిభావంతులైన మహిళలను ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ చేతుల మీదుగా సత్కరించారు. ఎమ్మెల్యే వంశీ కృష్ణ శ్రీనివాస్ మాట్లాడుతూ, సమాజంలో నేడు మహిళలు ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటున్నారని, ఏ సమస్యొచ్చినా ధైర్యంగా ముందుకు సాగాలని పిలుపునిచ్చారు. రోజురోజుకూ మహిళలపై అఘాయిత్యాలు పెరుగుతున్నాయని, వాటి నివారణకు విద్యార్థినులు చట్టాలపై అవగాహన పెంచుకోవాలని అన్నారు. గతంలో ఇంటికి పరిమితమైన మహిళలు నేడు ఎదురులేని నారీ శక్తిగా మారారని కొనియాడారు. మహిళలు ఐక్యంగా ఉంటూ ఒకరికొకరు సహాయం అందించుకోవాలని సూచించారు. డాక్టర్ కందుల నాగరాజు మాట్లాడుతూ, కుటుంబం, దేశాభివృద్ధి కొరకు మహిళా సాధికారత ఎంతో అవసరమని, మహిళలు ఆర్థికంగా ఎదిగినప్పుడు దేశం ఎంతో అభివృద్ధి చెందుతుందని చెప్పారు. కుటుంబ అభివృద్ధి మహిళల చేతిలోనే ఉంటుందని, మహిళలకు ఆర్థికపరమైన అంశాలపై సంపూర్ణ అవగాహన ఉండాలని అన్నారు. సమాజంలో మహిళలు అభివృద్ధి చెందినప్పుడే దేశం కూడా అభివృద్ధి చెందుతుందని, మహిళలతోనే దేశాభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. ప్రభుత్వం త్వరలో 'తల్లికి వందనం' కార్యక్రమం ద్వారా మహిళలకు అండగా నిలవనుందని చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ల సారథ్యంలో రాష్ట్రం అభివృద్ధి దిశగా వెళ్ళిపోతుందని పేర్కొన్నారు. అలాగే, భారత మూలాలు ఉన్న సునీతా విలియమ్స్ నాసా ద్వారా అంతరిక్షంలో వెళ్లి కొన్ని నెలలు అక్కడ ఉండనున్నారని, ఆమె క్షేమంగా భూమికి తిరిగి రావాలని అభిలాషించారు. జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీనుబాబు మాట్లాడుతూ, ప్రతీ ఏడాది క్రమం తప్పకుండా డాక్టర్ కందుల నాగరాజు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహిస్తున్నారని కొనియాడారు. ఆయన ఎన్నో మంచి కార్యక్రమాలకు శ్రీకారం చుడుతున్నారని చెప్పారు. భవిష్యత్తులో ఆయన ఆధ్వర్యంలో మరిన్ని మంచి కార్యక్రమాలు జరగాలని ఆశించారు. ఈ కార్యక్రమంలో 33వ వార్డు కార్పొరేటర్ భీశెట్టి వసంత లక్ష్మి, 30వ వార్డు ప్రెసిడెంట్ యజ్ఞేశ్వరి, జనసేన సీనియర్ నాయకురాలు నాగలక్ష్మి, నారా అమ్మాజీ, ఆర్య వైశ్య కార్పొరేషన్ డైరెక్టర్ కొల్లి రూపా, నారా నాగేశ్వరరావు, గోపాలపట్నం క్రైమ్ ఎస్సె గోవిందమ్మ, టూ టౌన్ ఎస్సె కాంతం, టూ టౌన్ పోలీసులు, మహిళా పోలీసులు, బిజెపి నాయకులు శాలివాహన్, కందుల రాజశేఖర్, జనసేన ఇంచార్జ్ లు లక్ష్మి, రూపా, 39వ వార్డు ప్రెసిడెంట్ మైలపల్లి చిన్న, 32వ వార్డు జనసేన పార్టీ యువ నాయకులు కందుల బద్రీనాథ్, కందుల కేదార్నాథ్, సచివాలయం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



## వీరమహిళలకు ఘన సత్కారం

శతఘ్ని న్యూస్: మార్చి 8వ తేదీ అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా గాజువాక నియోజకవర్గం జనసేన పార్టీ భారత్ జనసైనిక్స్ టీం ఆధ్వర్యంలో గాజువాక వీరమహిళలను ఘనంగా సత్కరించడం జరిగింది. జనసేన పార్టీ సీనియర్ నాయకులు గంధం వెంకట్రావు చేతుల మీదుగా కేక్ కటింగ్ చేసి, వీరమహిళలకు శాలువా కప్పి, మొక్కలు ఇచ్చి సన్మానం చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి హాజరైన వారిలో పోలరౌతు వెంకటరమణ 66 వార్డు అధ్యక్షులు, రెయ్యి రత్న 65 వార్డు అధ్యక్షులు, లంకల మురళీదేవి 70 వార్డు అధ్యక్షురాలు, మకా షాలిని 68 వార్డు అధ్యక్షురాలు, లంక లత (మాజీ కౌన్సిలర్) అల్లు రామారావు, గుంటూరు మూర్తి, కాదా రాజు, గాజువాక వీర మహిళలు, భారత్ జనసైనిక్స్ టీం తదితరులు పాల్గొన్నారు.



## ఏపీ టిడ్కో కార్యాలయములో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భముగా ఏపీ టిడ్కో కార్యాలయములో వేడుకలు జరుపుకున్నారు. ఏపీ టిడ్కోలో మహిళలు పెద్ద సంఖ్యలో ఉన్నత పదవుల్లో ఉండడం చాలా సంతోషమైన పరిణామమని, మున్ముందు మరిన్ని ఉన్నతమైన పదవులు అధిరోహించాలని ఈ సందర్భములో టిడ్కో ఛైర్మన్ వేములపాటి అజయకుమార్ పేర్కొన్నారు.



## జనసేన పార్టీ ఆవిర్భావ సభ సన్నాహక సమావేశం

శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ ఆవిర్భావ సభ పిఠాపురం నియోజకవర్గం చిత్రాడలో మార్చి 14న జరగబోతున్న సందర్భంలో, చోడవరం నియోజకవర్గ ఇంచార్జి మరియు ఆవిర్భావ సభ పిఠాపురం నియోజకవర్గ సమన్వయకర్త పి.వి.ఎస్.ఎన్. రాజు, పిఠాపురం పార్టీ ఇంచార్జి మర్రెడ్డి శ్రీనివాస్ శనివారం లక్ష్మి నరసాపురం, నరసింగపురం, జములపల్లి, గోకివాడ, బి. కొత్తూరు, తిమ్మాపురం, వెల్దుర్తి, పి. దొంతమూరు గ్రామాల్లో పర్యటించి, పార్టీ నాయకులు, కార్యకర్తలతో సభకు సంబంధించిన ఏర్పాట్ల గురించి చర్చించారు. ఈ పర్యటనలో ఆయా గ్రామాల నాయకులు, వీరమహిళలు, జనసైనికులతో కలిసి ప్రజలకు కరపత్రికలు వ్యక్తిగతంగా అందించి సభకు ఆహ్వానం పలికారు. సభను విజయవంతం చేయడానికి ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో తుమ్మపల్లి చందు, వూట నానిబాబు, చక్రధరరావు సహా పలువురు మండల గ్రామ నాయకులు పాల్గొన్నారు.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి: దుగ్గిశెట్టి సుజయ్



శతఘ్ని న్యూస్: నెల్లూరు: మహిళలు అన్ని రంగాల్లో రాణించాలని జనసేన నెల్లూరు నగర అధ్యక్షుడు దుగ్గిశెట్టి సుజయ్ బాబు పేర్కొన్నారు. శనివారం, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని మాగుంట లేఅవుట్ లో ఉన్న జనసేన నగర పార్టీ కార్యాలయంలో ఆ పార్టీ జిల్లా కార్యదర్శి షేక్ ఆలియా ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కార్యక్రమంలో సుజయ్ బాబు ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన ఆత్మకూరు నియోజకవర్గ ఇన్చార్జ్ నలిశెట్టి శ్రీధర్, కోవూరు నియోజకవర్గ ఇన్చార్జ్ చప్పిడి శ్రీనివాసుల రెడ్డి, గూడూరు నియోజకవర్గ ఇన్చార్జ్ మోహన్ లు కూడా పాల్గొన్నారు. ఈ సందర్భంగా, భారీ కేకును కట్ చేసి సంబరాలు జరిపారు. అనంతరం, ముఖ్య అతిథులు మహిళలను సన్మానించి వారికి చీరలు అందజేశారు. ఈ సందర్భంగా, సుజయ్ బాబు మాట్లాడుతూ, "నేటి సమాజంలో ఇప్పటికీ మహిళల పట్ల అసమానతలు, అణచివేత కొనసాగుతుంటే, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే విద్య, ఉద్యోగం, వ్యాపారం, రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం అనేది తప్పనిసరి" అన్నారు. ఆయన మాట్లాడుతూ, "సమాజంలో ఒక మహిళను బలపరిచితే ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది. ఒక కుటుంబం బలంగా ఉంటే అభివృద్ధి చెందుతుంది. ఈ నినాదంతో ముందుకు వెళ్ళినప్పుడే మన సమాజం ఆనందంగా ముందుకు వెళ్ళగలదు" అని అన్నారు. మహిళలను గౌరవించడం ఎంత అవసరమో వివరించిన సుజయ్ బాబు, "కుటుంబ పోషణ చూసుకుంటూ, కుటుంబ అవసరాలు తీర్చిన, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ఆశయాల కోసం, సిద్ధాంతాలను నమ్మి పార్టీ కోసం పనిచేస్తున్న వీరనారిలకు ఆయన ధన్యవాదాలు" అన్నారు. "మన జీవితాల్లో దిశా నిర్దేశం చూపించగలది ఒక్క మహిళలేనని" కూడా ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో జనసేన వీరమహిళలు హైమా, హసీనా, మల్లికా, సందని మరియు జనసైనికులు తదితరులు పాల్గొన్నారు.

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025





## జనసేన పార్టీలో మహిళలకు ప్రాధాన్యత



★ప్రతి రంగంలో మహిళలు ప్రగతిని సాధిస్తున్నారు

★అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో పాల్గొన్న సామినేని ఉదయభాను



శతఘ్ని న్యూస్: విజయవాడ తూర్పు నియోజకవర్గంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్‌లో, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మరియు తూర్పు నియోజకవర్గ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు గారి ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎన్టీఆర్ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు సామినేని ఉదయభాను హాజరయ్యారు. సామినేని ఉదయభాను మాట్లాడుతూ.. అన్ని రాజకీయ పార్టీల్లో మహిళా కార్యకర్తలు మాత్రమే ఉంటారని, కానీ జనసేన పార్టీలో వీర మహిళలు ఉన్నారని గర్వంగా ప్రకటించారు. జనసేన పార్టీలో వీర మహిళ విభాగాన్ని ఏర్పాటు చేసిన పార్టీ అధ్యక్షులు మరియు డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ గారి ప్రోత్సాహానికి మహిళా లోకం ఎల్లప్పుడూ రుణపడి ఉంటుందని పేర్కొన్నారు. రాజకీయాల్లో 33% మహిళలకు అవకాశం కల్పించడం వంటి చర్యలు మహిళా సాధికారితకు దోహదం చేస్తున్నాయని తెలిపారు. ఎన్టీఆర్ జిల్లా వ్యాప్తంగా జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు ప్రతి నియోజకవర్గంలో ఘనంగా నిర్వహించడం శుభపరిణామం అని అభిప్రాయపడ్డారు. ఈ వేడుకలను విజయవంతంగా నిర్వహించిన పార్టీ రాష్ట్ర కార్యదర్శి అమ్మిశెట్టి వాసు గారిని ప్రత్యేకంగా అభినందించారు. జనసేన పార్టీలోని వీర మహిళలకు అన్ని విధాలుగా పార్టీ ఎల్లప్పుడూ అండగా నిలుస్తుందని స్పష్టం చేశారు. అనంతరం, సమాజంలో వివిధ రంగాల్లో విశేష సేవలు అందిస్తున్న ప్రముఖ మహిళలకు మరియు జనసేన వీర మహిళలకు ప్రత్యేక సత్కార సన్మాన కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా కేక్ కట్ చేసి, పారిశుద్ధ కార్మికులకు చీరలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, ఏపీఐఐసీ డైరెక్టర్ మండలి రాజేష్, విజయవాడ జనసేన పార్టీ మహిళా కార్పొరేటర్లు ఉమ్మడిశెట్టి రాధిక, పార్టీ రాష్ట్ర కార్యదర్శి శివపార్వతి, ఆత్తులూరి రాజ్యలక్ష్మి, పార్టీ రాష్ట్ర సహాయ కార్యదర్శి పోతిరెడ్డి అనిత, కృష్ణ పెన్నా రీజియన్ కోఆర్డినేటర్ మల్లెపు విజయలక్ష్మి, వీరమహిళలు ఇతర ప్రముఖులు భారీ సంఖ్యలో పాల్గొన్నారు.

## చదువుల తల్లి కూచి నాగినిని సన్మానించిన సామినేని దంపతులు



శతఘ్ని న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణంలో విమలభాను ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి సామినేని విమలభాను ఏర్పాటు చేసిన వేడుకలో పెనుగంచిప్రోలు ముండ్లపాడు గ్రామానికి చెందిన కూచి మోహన రావు కుమార్తె కూచి నాగిని ఇటీవల ప్రకటించిన అంతర్జాతీయ మహిళా దినోత్సవంను పురస్కరించుకుని జగ్గయ్యపేట పట్టణంలో విమలభాను ఫౌండేషన్ చైర్మన్ శ్రీమతి సామినేని విమలభాను ఏర్పాటు చేసిన వేడుకలో పెనుగంచిప్రోలు ముండ్లపాడు గ్రామానికి చెందిన కూచి మోహన రావు కుమార్తె కూచి నాగిని ఇటీవల ప్రకటించిన సి.ఎం.ఎ ఫలితాలలో అల్ ఇండియా 12వ ర్యాంక్, సి.ఎ ఇంటర్ ఫలితాలలో అల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించడం ఈ ప్రాంతానికే గర్వకారణం అని తెలుపుతూ, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు వారి సతీమణి విమల భాను చేతుల మీదుగా విద్యార్థిని కూచి నాగిని ని ఘనంగా సన్మానించారు. భవిష్యత్ లో గొప్ప స్థాయిలోనికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు. ఫలితాలలో అల్ ఇండియా 12వ ర్యాంక్, సి.ఎ ఇంటర్ ఫలితాలలో అల్ ఇండియా 45వ ర్యాంక్ సాధించడం ఈ ప్రాంతానికే గర్వకారణం అని తెలుపుతూ, ఎన్టీఆర్ జిల్లా జనసేన అధ్యక్షులు సామినేని ఉదయభాను మరియు వారి సతీమణి విమల భాను చేతుల మీదుగా విద్యార్థిని కూచి నాగిని ని ఘనంగా సన్మానించారు. భవిష్యత్ లో గొప్ప స్థాయిలోనికి రావాలని మనస్ఫూర్తిగా కోరుకుంటున్నట్లు తెలిపారు.

## జనసేన ఆవిర్భావ సభ సమన్వయ సన్నాహక సమావేశం



శతఘ్ని న్యూస్: విజయవాడ బందర్ రోడ్డు విజయకృష్ణ సూపర్ బజార్ పక్కన అమరావతి కన్వెన్షన్ లో శుక్రవారం సాయంత్రం జనసేన పార్టీ ఎన్టీఆర్ జిల్లా అధ్యక్షులు సామినేని ఉదయభాను ఆధ్వర్యంలో "జనసేన పార్టీ ఆవిర్భావం దినోత్సవం" సందర్భంగా సమన్వయ సన్నాహక సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా జనసేన పార్టీ పి.ఎ.సి చైర్మన్ మరియు ఆంధ్ర ప్రదేశ్ పౌరసరాఫరాల శాఖ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ పాల్గొని ఆవిర్భావ దినోత్సవానికి ఏ విధంగా సన్నాహక కార్యక్రమాల్లో పాల్గొనాలో నాయకులకు, కార్యకర్తలకు దిశానిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎపిఐఐసి డైరెక్టర్ & జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి మండలి రాజేష్, మైలవరం నియోజకవర్గ ఇన్చార్జి అక్కల్లా రామ్మోహన్ గాంధీ, సెంట్రల్ నియోజకవర్గం పిఓసి బొలిశెట్టి వంశీ, నందిగామ నియోజకవర్గం పిఓసి శ్రీమతి తంబళ్లపల్లి రమాదేవి, తిరువూరు నియోజకవర్గ పిఓసి మనుబోలు శ్రీను, జగ్గయ్యపేట పిఓసి బాడిశ మురళీకృష్ణలతో కలిసి పాల్గొన్న జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి విజయవాడ తూర్పు నియోజకవర్గం మరియు విజయవాడ పార్లమెంట్ సమన్వయకర్త అమ్మిశెట్టి వాసు. ఈ కార్యక్రమంలో ఎన్టీఆర్ జిల్లా నాయకులు, జనసేన పార్టీ శ్రేణులు, ముఖ్య నాయకులు, జిల్లా కమిటీ, కృష్ణ పెన్నా రీజినల్ కమిటీ సభ్యులు, విజయవాడ నగర కమిటీ సభ్యులు, ధార్మిక మండలి సభ్యులు, డివిజన్ అధ్యక్షులు, డివిజన్ కమిటీ సభ్యులు, వీరమహిళలు, కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## జర్నలిస్టుల దీర్ఘకాల సమస్యల పరిష్కారానికి కృషి



**ఎమ్మెల్సీ ఆలపాటి రాజేంద్రప్రసాద్**

శతఘ్ని న్యూస్: గుంటూరు, రాష్ట్రంలోని జర్నలిస్టుల దీర్ఘకాల అపరిష్కృత సమస్యల పరిష్కారానికి తనవంతు కృషి చేస్తానని శాసనమండలికి నూతనంగా ఎన్నికైన మాజీ మంత్రి, న్యాయవాది ఆలపాటి రాజేంద్రప్రసాద్ హామీ ఇచ్చారు. 1985 నుండి ఆలపాటితో సాన్నిహిత్యం కలిగిన సీనియర్ జర్నలిస్ట్ నిమ్మరాజు చలపతిరావు వారి స్వగృహంలో శనివారం మర్యాదపూర్వకంగా కలిసి అభినందించారు. ఈ సందర్భంగా నిమ్మరాజు మాట్లాడుతూ.. గడిచిన నాలుగు దశాబ్దాలకు పైగా విద్యార్థి దశ నుంచి జర్నలిస్టులతో సాన్నిహిత్యం కలిగిన ఆలపాటికి తమ కష్టసుఖాలు, ఇతర బాధలు, సమస్యలు అన్నీ బాగా తెలుసన్నారు. అర్హులైన జర్నలిస్టులు అందరికీ తక్షణం అక్రెడిటేషన్ తో పాటు ప్రధానంగా ఇళ్ల స్థలాలు ఇవ్వటంపై దృష్టి సారించాలన్నారు. జర్నలిస్టుల సంక్షేమానికి 2014–19లో నాటి సీఎం చంద్రబాబు జారీ చేసిన జీవోలన్నీ గత ప్రభుత్వ హయాంలో బుట్టదాఖలా అయ్యాయన్నారు. వైసిపి ప్రభుత్వ హయాంలో సరికొత్త జీవోలు వచ్చినా అడుగు ముందుకు పడలేదన్నారు. ఆలపాటి ప్రాతినిధ్యం వహించే పట్టభద్రుల నియోజకవర్గం ఆరు జిల్లాలు, 33 శాసనసభ నియోజకవర్గాలతో విస్తరించి వుందని, రాష్ట్రం మొత్తంపై అత్యధికంగా జర్నలిస్టులు ఈ నియోజకవర్గం పరిధిలో విధులు నిర్వర్తిస్తున్నారనేది మరువరాదని నిమ్మరాజు సూచించారు.

## పవన్ ను జగన్ విమర్శించడం హాస్యాస్పదం: రూపేష్ కుమార్



శతఘ్ని న్యూస్: సత్యవేడు, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ను మాజీ ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి విమర్శించడం హాస్యాస్పదమని సత్యవేడు జనసేన మండలాధ్యక్షుడు రూపేష్ కుమార్ తెలిపారు. శనివారం సత్యవేడులో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ, "ఒక స్థానం నుంచి 21 స్థానాలకు ఎదిగిన పవన్ కళ్యాణ్ ను 151 స్థానాల నుంచి 11 స్థానాలకు దిగజారిన జగన్ విమర్శించడం తగదని" అన్నారు. జగన్ గురించి రాష్ట్ర ప్రజలు "పరదాలకు ఎక్కువ పరిపాలనకు తక్కువ" అని, "కోడి కత్తి ఎక్కువ, గొడ్డలి పోటు తక్కువ" అని ఎద్దేవా చేస్తున్నారని రూపేష్ కుమార్ వ్యాఖ్యానించారు. తదుపరి, "తాడేపల్లి ప్యాలెస్ లో కూర్చుని ప్రెస్ మీట్ లతో కబుర్లు చెప్పడం మానుకుని అసెంబ్లీకి వెళ్లి ప్రజా సమస్యలపై పోరాడాలని" జగన్ ను సూచించారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల ఉపాధ్యక్షుడు హేమంత్ కుమార్, నాయకులు కుమార్, అనిల్ కుమార్, ధనుష్, శ్రీను, మునికుమార్ తదితరులు పాల్గొన్నారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025

# జనసేన ఆవిర్భావ సభను ఘన విజయం చేద్దాం



**పోస్టర్ ను ఆవిష్కరించి జనసేన శ్రేణులకు పిలుపునిచ్చిన ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు**

శతఘ్ని న్యూస్: తిరుపతి, ఈనెల 14వ తేదీన పీఠాపురంలో జరిగే జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ బహిరంగ సభలో ప్రతి ఒక్కరూ పాల్గొని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పిలుపునిచ్చారు. శనివారం సాయంత్రం తిరుపతి నియోజవర్గ సన్నాహక సమావేశంలో ఛలో పిఠాపురం పోస్టర్ ను ఆయన ఆవిష్కరించారు. తిరుపతి పార్లమెంట్ పరిధిలోని ఏడు నియోజకవర్గాల నుంచి జనసైనికులు, వీరమహిళలు, పవన్ కళ్యాణ్ అభిమానులు భారీగా జనసేన ఆవిర్భావ దినోత్సవంలో పాల్గొననున్నట్లు ఆయన తెలిపారు. బహిరంగ సభ విజయవంతంపై తిరుపతి పార్లమెంట్ పరిధిలోని నియోజకవర్గ జనసేన ఇన్చార్జులు పాయింట్ ఆఫ్ కాంటాక్ట్ సభ్యులతో చర్చించి నిర్ణయం తీసుకున్నట్లు తెలియజేశారు. పదకొండు ఏళ్ళ జనసేన ప్రస్థానంలో ఎన్నో ఒడుదుడుకులు ఎదుర్కొని ఇటీవలి సాధారణ ఎన్నికల్లో వంద శాతం స్ట్రైక్ రేట్ సాధించి రికార్డు నెలకొల్పడంలో మా పార్టీ చీఫ్, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ సంకల్పమే కారణమని ఆయన స్పష్టం చేశారు. జనసేన ఆవిర్భావ దినోత్సవ సభ నుంచి జనశ్రేణులకు పవన్ కళ్యాణ్ దశా నిర్దేశించనున్నట్లు ఆ పార్టీ తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు చెప్పుకొచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన నగర అధ్యక్షులు రాజారెడ్డి, కార్పోరేటర్లు సికె రేవతి, నారాయణ, నరసింహాచ్చారి,ఎస్ కే బాబు, పొన్నాల చంద్ర, నరేంద్ర, దూది శివ, ఆదం సుధాకర్ రెడ్డి, యాదవకృష్ణ, వెంకటేశ్వర రావు, హరిశంకర్, బాబ్జి, హేమ కుమార్, సుమన్ బాబు, పగడాల మురళీ, మునస్వామి, ఆకేపాటి సుభాషిణి, కీర్తన, ఆకుల వనజ, లక్ష్మీ, జీవన్, మోహన్, త్రిలోక్, జిమ్ మురళీ, హేమంత్, ఆది, ప్రభాకర్, జానకిరామ్, శ్రావణ్, బాలాజీ, ఉదయ్, తదితరులు పాల్గొన్నారు.

## జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం

**కేక్ కట్ చేసిన మార్కెట్ మహిళా వ్యాపారులు**

శతఘ్ని న్యూస్: మంచిర్యాల జిల్లా మందమర్రి మార్కెట్‌లో జనసేన పార్టీ ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంలో జనసేన పార్టీ ఉమ్మడి జిల్లా సీనియర్ నాయకుడు, మంథని నియోజకవర్గం ఇంచార్జి మాయ రమేష్ సమక్షంలో మహిళలు కేక్ కోసి అందరికీ పంపిణీ చేశారు. అనంతరం, మాయ రమేష్ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా రమేష్ మాట్లాడుతూ, ప్రస్తుత పోటీ ప్రపంచంలో మహిళలు అన్ని రంగాల్లో దూసుకుపోతుండడం ఆనందాన్ని కలిగిస్తుందని అన్నారు. "పురుషులకు తాము తక్కువేం కాదంటూ మహిళలు ముందుకు వస్తూ ఉండడం శుభపరిణామం," అని ఆయన కొనియాడారు. మహిళలకు ఎప్పుడైనా ఏ ఆపద వచ్చినా జనసేన పార్టీ అండగా ఉంటుందని ఆయన అభయమిచ్చారు. ఈ కార్యక్రమంలో తమ్మిశెట్టి మంజుల, బత్తుల సుజాత, పిట్టల శ్వేత, గడ్డం మాలతి, బుర్ర స్వప్న, సరిత, బైరి స్వప్న, షాహిన్, సుష్మ, రజిత, సమీరా, శ్యామల, జనసేన పార్టీ ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లా ఉపాధ్యక్షులు పిట్టల సుధాకర్, మార్కెట్ వ్యాపారస్తుల అధ్యక్షులు తమ్మిశెట్టి విజయ్ కుమార్, గడ్డం అనిల్, మందమర్రి మార్కెట్ మహిళా వ్యాపారస్తులు పాల్గొన్నారు.



## నల్లా శ్రీధర్ ఆధ్వర్యంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శతఘ్ని న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా అమలాపురం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు నల్లా శ్రీధర్ ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిలుగా కొత్తపేట జనసేన పార్టీ ఇంచార్జ్ బండారు శ్రీనివాస్, ఆర్.డీ.ఓ మాధవి, డాక్టర్ శారద పాల్గొన్నారు. వీరితో పాటు మున్సిపల్ కౌన్సిలర్స్, ఎంపీటీసీలు, పంచాయతీ ప్రెసిడెంట్స్, వార్డు నెంబర్లు పాల్గొన్నారు. అనంతరం వారికి సన్మాన కార్యక్రమం, పేద మహిళలకు వారిచే చీరల పంపిణీ చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ నాయకులు, జనసైనికులు, వీర మహిళలు పాల్గొన్నారు.




## మహిళలకు ప్రత్యేకంగా ఒక రోజు అవసరం లేదు: ఎంపీటీసీ గుల్లిపల్లి



శతఘ్ని న్యూస్: భీమవరం నియోజకవర్గం, వీరవాసరం మండలం ఎంపీటీసీ గుల్లిపల్లి విజయలక్ష్మి మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని చేసిన ప్రసంగంలో మహిళల ప్రగతికి సంబంధించి గోచరిస్తూ చాలా ముఖ్యమైన విషయాలను చెప్పారు. ఆమె మాట్లాడుతూ, "మహిళలకు ప్రత్యేకంగా ఒక రోజు అవసరం లేదు, ఎందుకంటే మహిళలు ప్రతిరోజు కష్టపడుతూనే ఉంటారు. మహిళలు ఎంత ఎదుగుతారో అంతే ఒదిగి ఉంటారు. ఒకప్పుడు వంటగదిలో ఉండే మహిళ ఈ రోజు అంతరిక్షంలో ఉండగలిగే విధంగా ఎదిగింది" అని అన్నారు. ఆమె స్వీయ అనుభవాన్ని కూడా పంచుకున్నారు. "నేను 19 సంవత్సరాలుగా రాజకీయాల్లో ఉన్నాను. ఇది నా భర్త, నా కూతురి సహకారం వల్లే సాధ్యమైంది. ఒక బాధ్యత తీసుకున్నప్పుడు, స్త్రీలు పూర్తిస్థాయిలో ఆ బాధ్యతను నిర్వర్తిస్తారు" అని ఆమె చెప్పుకున్నారు. ఇంకా, ఆమె "మన ఇంట్లో కొడుకులు తమ చెల్లిని లేదా పక్కింటి అమ్మాయిలను ఎలా చూస్తున్నారు అనేది మేము అందరూ ఆలోచించాల్సిన అంశం. మగవారు మమ్మల్ని బ్రతకనివ్వండి అని చెబుతుండగా, స్త్రీలు ఎప్పటికప్పుడు అణగరకుండా, గౌరవాన్ని పొందే విధంగా ఎదగాలి" అని పేర్కొన్నారు. విజయలక్ష్మి "33% రిజర్వేషన్ కల్పించడం సరే, కానీ ఆ అవకాశాన్ని ఉపయోగించుకుని మహిళలు తమ స్థానం స్థిరపడకపోతే, వాళ్ళు అనుకున్న దిశగా ముందుకు సాగలేరు" అని కూడా చెప్పారు. ఆమె చివరగా "మేము మా రంగాలలో ఎదగాలని, మాకు స్వేచ్ఛ ఇచ్చిన మగవారిని గౌరవంగా చూడాలని కోరుకుంటున్నాను" అని అన్నారు. ఈ ప్రసంగం స్త్రీల సామర్థ్యాన్ని మరియు సమాజంలో వారు కలిగి ఉండే గౌరవాన్ని ఎలా పెంపొందించవచ్చో చాటిచెప్పేలా ఉంది.

## గిరిజనులకు చీరలు పంపిణీ..!

శతఘ్ని న్యూస్: సర్వేపల్లి, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆదేశాల మేరకు, టీడ్కో చైర్మన్ వేములపాటి అజయ్ సూచనలతో, సర్వేపల్లి నియోజకవర్గం ముత్తుకూరు మండలం జంగాల కండ్రిగ గిరిజన కాలనీ నందు జనసేన పార్టీ ఆధ్వర్యంలో సమన్వయకర్త బొబ్బేపల్లి సురేష్ నాయుడు అధ్యక్షతన, వీరమహిళ గుమ్మినేని వాణి భవాని ఆధ్వర్యంలో గిరిజనులకు చీరలు పంపిణీ చేయడం జరిగింది. "ఎక్కడైతే మహిళలు పూజింపబడతారో, అక్కడే ఆ ప్రాంతం మొత్తం సుభిక్షంగా ఉంటుంది" అనేది మన చరిత్ర. జనసేన పార్టీ మహిళల కోసం, మహిళలకు రాజకీయాల్లో సమితి స్థానం కల్పించే విధంగా వీర మహిళా విభాగాన్ని ఏర్పాటు చేసి, పవన్ కళ్యాణ్ మహిళలను ఎంతో గౌరవించే విధంగా తన నాయకత్వం కనపరచారు. స్వాతంత్రం కోసం నడుం బిగించి, అడుగు ముందుకు వేసిన వారిలో వీర మహిళలు ప్రధాన పాత్ర పోషించారు. ఈ కార్యక్రమంలో సందూరి శ్రీహరి, ముత్తుకూరు మండల నాయకులు అశోక్, మస్తాన్, రహమాన్, చిన్న తదితరులు పాల్గొన్నారు.



శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 09 మార్చి 2025




## జనసేన కార్యకర్తల సమావేశంలో పాల్గొన్న చైతన్య ఆదికేశవులు



శతఘ్ని న్యూస్: మదనపల్లె నియోజకవర్గంలో జనసేన పార్టీ కార్యకర్తల సమావేశం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమానికి చిత్తూరు ఇంచార్జ్ చైతన్య ఆదికేశవులు హాజరయ్యారు. మార్చి 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకుని, రాజంపేట పార్లమెంటు నియోజకవర్గ పరిధిలోని నాయకులు, కార్యకర్తల మధ్య సమన్వయం కోసం ఈ సమావేశాలు నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలో మదనపల్లెలోని శేష సాయి ఫంక్షన్ హాల్లో ఏర్పాటు చేసిన సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన రాజంపేట పార్లమెంటు సమన్వయ కర్త అతికారి కృష్ణకు కార్యకర్తలు ఘనస్వాగతం పలికారు. సభలో మాట్లాడిన అతికారి కృష్ణ, మార్చి 14న పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ సభకు కార్యకర్తలు, నాయకులు, వీరమహిళలు, అభిమానులు భారీగా హాజరుకావాలని పిలుపునిచ్చారు. పార్టీ బలోపేతానికి అందరూ కలిసికట్టుగా పని చేయాలని, వర్గ విభేదాలను మరచి ఏకతాటిపైకి రావాలని సూచించారు. కష్టపడి పని చేసే వారిని పార్టీ అధ్యక్షుడు పవన్ కల్యాణ్ గారు తప్పక గుర్తిస్తారని, వారికి సముచిత స్థానం కల్పిస్తారని తెలియజేశారు. జనసేన పార్టీ ప్రస్తుతం ప్రభుత్వంలో భాగంగా ఉన్న నేపథ్యంలో, పవన్ కల్యాణ్ డిప్యూటీ ముఖ్యమంత్రి హోదాలో ప్రసంగించనున్న ఈ సభకు ప్రతి కార్యకర్త తప్పకుండా హాజరై ఆయన దిశానిర్దేశాన్ని నేరుగా వినాలని కోరారు. ఈ సందర్భంగా "చలో పిఠాపురం" పోస్టర్లను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో రాయలసీమ కో కన్వీనర్ గంగారపు రామదాసు చౌదరి, జిల్లా నాయకులు, నియోజకవర్గ మరియు మండల స్థాయి జనసేన నేతలు, కార్యకర్తలు, వీరమహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

## మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ..!

శతఘ్ని న్యూస్: అమలాపురం, బి.సి, కాపు మరియు అగ్రవర్ణ పేద మహిళలకు ఉచిత కుట్టు శిక్షణ మరియు శిక్షణానంతరం కుట్టు మిషన్లు పంపిణీ రూ.8.11 కోట్లతో పథకం అమలు కార్యక్రమంలో అమలాపురం నియోజకవర్గం ఎమ్మెల్యే అయితాబత్తుల ఆనందరావు, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యనిర్వాహక కార్యదర్శి, పత్తిపాడు నియోజకవర్గం పరిశీలకులు మెట్ల రమణబాబు, అముడా చైర్మన్ అల్లాడ స్వామి నాయుడు, మున్సిపల్ మాజీ కౌన్సిలర్ దున్నాల దుర్గ, కమిషనర్ రాజు తదితరులు పాల్గొన్నారు.



## వీరఘట్టం మండల కేంద్రంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: మన్యం జిల్లా, పాలకొండ నియోజకవర్గం, వీరఘట్టం మండల కేంద్రంలో శ్రీ కోదండరాం కళ్యాణ మండపంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు ఎన్.డి.ఏ కూటమి బీజేపీ మహిళా మోర్చా అధ్యక్షురాలు గుడివాడ చంద్రమ్మ మరియు మండల అధ్యక్షురాలు బురిడీ సీతాలక్ష్మి ఆధ్వర్యంలో అంగరంగ వైభవంగా జరిపించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథులుగా జిల్లా అధ్యక్షులు కార్పొరేట్ శ్రీనివాసరావు మరియు ఎస్.ఉమా మహేశ్వరి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఉమ్మడి శ్రీకాకుళం జిల్లా జనసేన పార్టీ సంయుక్త కార్యదర్శి జనసేన జానీ మాట్లాడుతూ, ప్రతి ఏటా మార్చి 8న నిర్వహించే అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మహిళలకు శుభాకాంక్షలు తెలిపారు. "ఈ రోజు మేము పురుషులుగా ఉన్నాం, తిరుగుతున్నాం అంటే దానికి కారణం మీ స్త్రీ యొక్క గర్భం. మహిళగా జన్మించిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక శుభాకాంక్షలు," అని ఆయన అన్నారు. అలాగే, జనసేన జానీ ఈరోజు ఎన్.డి.ఏ కూటమి ప్రభుత్వాలు మహిళలకు ఇచ్చే విలువలను వివరించారు. "దేశ ప్రధాన మంత్రి నరేంద్ర మోడీ గారు ఈ దేశ అగ్ర నేతగా, రాష్ట్రపతి స్థానంలో శ్రీమతి ద్రౌపది ముర్ము ని, ఆర్థిక శాఖ మంత్రిగా నిర్మలా సీతారామన్, దేశ రాజధాని ఢిల్లీ లో శ్రీమతి రేఖా గుప్తా లను నియమించారు," అని తెలిపారు. "అలాగే ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు రాష్ట్ర హోం మినిస్టర్ గా వంగలపూడి అనితని నియమించారు," అని చెప్పారు. "జనసేన పార్టీ గత 10 సంవత్సరాలుగా మహిళలతో సమానంగా పనిచేస్తోంది. పాలకొండ నియోజకవర్గంలో గత 5 సంవత్సరాల నుండి కూటమి పార్టీలకు వైస్సార్సీపీ ప్రభుత్వంలో ఇబ్బంది పెట్టిన మహిళలకు, ఫీల్డ్ అసిస్టెంట్లు, అంగన్‌వాడీ వర్కర్లు వంటి వారికీ, ఎలాంటి ఇబ్బందులు లేకుండా చూస్తామని తెలిపాడు. ఎన్.డి.ఏ కూటమి జనసేన శాసన సభ్యులు నిమ్మక జయకృష్ణ సదా నాయుకుల కోసం గైడ్ లైన్స్ ఇచ్చారని పేర్కొంటూ, "వైస్సార్సీపీ మహిళలను మన కుటుంబ సభ్యులుగా చూడాలి," అని ఆయన చెప్పారు. ఇలా, ఎన్.డి.ఏ కూటమి నేతల అందరి తరపున, మహిళలకు మరింత అండగా, బంధం, బాధ్యత, కుటుంబం కోసం కష్టించే స్త్రీమూర్తులందరికీ ప్రేమతో పాదాభివందనాలు తెలియజేస్తూ, ప్రపంచ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. "మంచి సమాజం కోసం ఎన్.డి.ఏ కూటమి ఎల్లప్పుడూ అండగా ఉంటుంది," అని జనసేన జానీ చెప్పారు.



## నేడు నాదెండ్ల అమలాపురం రాక



శతఘ్ని న్యూస్: జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా, చిత్రాడ వద్ద జరగనున్న భహిరంగ సభకు సన్నాహకాల్లో భాగంగా, అమలాపురానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర పౌరసఫరాలశాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ ఆదివారం రాబోతున్నారని జనసేన నాయకులు నల్లా శ్రీధర్ తెలిపారు. జనసేన ఎమ్మెల్యేలు గిడ్డి సత్యనారాయణ, దేవ వరప్రసాద్, ఆవిర్భావ వేడుక అమలాపురం పార్లమెంట్ కోఆర్డినేటర్ బండారు శ్రీనివాస్ ఈ సమావేశంలో పాల్గొంటారన్నారు. నియోజకవర్గం జనసేన నాయకులు, వీర మహిళలు, జనసైనికులు తప్పనిసరిగా ఈ కార్యక్రమానికి హాజరై విజయవంతం చేయాలని శ్రీధర్ కోరారు. ఈ సభ ఆదివారం మధ్యాహ్నం 3 గంటలకు శ్రీ వాసవి కనక్యాపరమేశ్వరి వైశ్య సంఘ పచ్చిగొళ్ళ జనార్ధనరావు కళ్యాణమండపం నందు జరగనుంది.

## జనసేన పార్టీ ఆచంట నియోజకవర్గ ఆవిర్భావ దినోత్సవ సమావేశం

శతఘ్ని న్యూస్:ఆచంట, ముఖ్యఅతిథిగా నరసాపురం నియోజకవర్గ ఎమ్మెల్యే మరియు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్ బొమ్మిడి నాయకర్ ఆచంట నియోజకవర్గ జనసేన పార్టీ నాయకులతో కార్యకర్తలతో సమావేశం ఈనెల 14న జరుగు జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవం విజయవంతం చేయాలని నాయకర్ పిలుపునిచ్చారు మరియు ఆచంట నియోజకవర్గ కార్యకర్తలు అందరికీ సహాయ సహకారాలు అందజేస్తానని పార్టీ అండగా ఉంటానని నియోజకవర్గంలో ఎటువంటి ఇబ్బందులు ఉన్న తన వంతు సహకారం ఎప్పుడూ ఉంటుందని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఆచంట మండల అధ్యక్షులు జవ్వాది బాలాజీ, నంబూరు విజయ్, కోయ వెంకట్ కార్తీక్, కొండవీటి శ్రీనివాసరావు, రావి హరీష్, ఎర్రగొప్పుల నాగరాజు, బొబ్బిలి శ్రీనివాస్, షేక్ మహమ్మద్ అలీ, దాసిరెడ్డి పుణ్యవతి, మరియు తదితరులు పాల్గొన్నారు.




## క్రీడాకారుడు యూసఫ్ కు సన్మానం..!



శతఘ్ని న్యూస్: మదనపల్లిలో రాయలసీమ షూటింగ్ బాల్ ఇంచార్జ్ నరేష్ బాబు వారి సతీమణి అన్నమయ్య షూటింగ్ బాల్ సెక్రటరీ గౌతమి, ప్రముఖ క్రీడాకారుడు యూసఫ్, జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ కో-ఆర్డినేటర్ మరియు నా సేన నా వంతు కోఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత మహిళా దినోత్సవం సందర్భంగా కలిసి శాలువాతో సత్కరించారు. అనంతరం, దారం అనిత గత నెల ఫిబ్రవరి 1, 2, 3 వ తేదీలలో నేపాల్ లో జరిగిన రెండవ ఏషియన్ షూటింగ్ బాల్ ఛాంపియన్షిప్ లో పాకిస్తాన్ పై విజయం సాధించిన మరియు ఇటీవల తెలంగాణ నల్గొండ జిల్లాలో ఆంధ్ర తరపున టీం విన్నర్స్ గా నిలిచిన అన్నమయ్య జిల్లా మదనపల్లికి చెందిన క్రీడాకారుడు యూసఫ్ సాధించిన విజయాలను అభినందిస్తూ దుశ్శాలువాతో యూసఫ్ ను సత్కరించారు. భవిష్యత్తులో, యూసఫ్ ఇలాగే క్రీడలలో రాణించి మరిన్ని పథకాలు భారతదేశానికి తీసుకురావాలని, భారతదేశం కీర్తిని పెంచాలని ఆశీర్వదించారు. జనసేన పార్టీ తరపున ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ ఎల్లప్పుడూ క్రీడాకారులకు అండగా ఉంటారని తెలియజేశారు.

SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025




## ఆవిర్భావ దినోత్సవ సభకు భారీ స్థాయిలో హాజరవ్వాలని బొమ్మిడి నాయకర్ పిలుపు



శతఘ్ని న్యూస్: నరసాపురం, మార్చి 14న పిఠాపురంలో జరగనున్న జనసేన పార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభకు నరసాపురం నియోజకవర్గం నుండి భారీ స్థాయిలో కార్యకర్తలు, అభిమానులు హాజరవ్వాలని ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ విప్, నరసాపురం శాసనసభ్యులు బొమ్మిడి నాయకర్ పిలుపునిచ్చారు. శనివారం నరసాపురం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో, నియోజకవర్గ స్థాయి జనసేన నాయకులు, మండల మరియు గ్రామ అధ్యక్షులు, జనసేన కార్యకర్తలు, వీర మహిళలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ముఖ్య అతిథులుగా మాజీ మంత్రివర్యులు, కాపు కార్పొరేషన్ చైర్మన్ కొత్తపల్లి సుబ్బారాయుడు గారు, రాష్ట్ర కార్యదర్శి చాగంటి చిన్న హాజరై పార్టీ అభివృద్ధి, వేడుకల నిర్వహణపై సూచనలు అందించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే బొమ్మిడి నాయకర్ మాట్లాడుతూ, జనసేన అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొణిదెల పవన్ కళ్యాణ్ నాయకత్వంలో, 11 సంవత్సరాలుగా పార్టీ ప్రజాసేవలో కొనసాగుతూ, 12వ సంవత్సరంలోకి అడుగుపెడుతున్న నేపథ్యంలో ఈ వేడుకలను ఘనంగా నిర్వహించాలని సూచించారు. ఇప్పటి వరకు పోరాటాలతో కూడిన ఆవిర్భావ దినోత్సవాలు చూశామని, ఈ సంవత్సరం ప్రజల ఆశీర్వాదంతో విజయోత్సవంగా నిర్వహించనున్నామని అన్నారు. గత పదేళ్లుగా రాష్ట్ర ప్రజల హక్కుల కోసం పవన్ కళ్యాణ్ అనేక ఉద్యమాలు నిర్వహించారని, ప్రజా సంక్షేమమే లక్ష్యంగా పనిచేస్తున్న జనసైనికులు ఈ విజయోత్సవ వేడుకలో భాగస్వాములవ్వాలని కోరారు. సభ అనంతరం జనసేన ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ చేయడంతో పాటు, అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని కేక్ కటింగ్ చేసి మహిళలకు అభినందనలు తెలియజేశారు.ఈ కార్యక్రమంలో జక్కం బాబ్జి వర్ధనపు ప్రసాదు, కోటిపల్లి వెంకటేశ్వరరావు, వలవల నాని, బందేల రవీంద్ర ,కొల్లాటి గోపికృష్ణ, గుబ్బల మారాజు,మైల వసంతరావు, వాతాడి కనకరాజు, దొడ్డపాటి స్వాములు, అడ్డల నాగేశ్వరరావు, నిప్పులేటి తారక రామారావు మరియు నియోజకవర్గ జనసేన–టిడిపి–బిజెపి నాయకులు, జనసైనికులు వీర మహిళలు తదితరులు పాల్గొన్నారు.

## షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు



శతఘ్నిన్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా, మదనపల్లి శాసనసభ్యులు ఎం షాజహాన్ బాషా ఆధ్వర్యంలో మున్సిపల్ కార్మికులు మరియు వికలాంగులైన మహిళలను గౌరవిస్తూ, వారికి శాలువా కప్పి, పూలమాల వేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేసారు. ఈ కార్యక్రమంలో మదనపల్లె మునిసిపల్ కమిషనర్ శ్రీమతి ప్రమీల, జనసేన పార్టీ రాయలసీమ రీజనల్ కో–ఆర్డినేటర్ శ్రీమతి దారం అనిత, జనసేన, టిడిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి – మాజీ మంత్రివర్యులు మరియు జనసేన పి.ఏ.సి సభ్యులు పడాల అరుణ**

శతఘ్ని న్యూస్: శనివారం, గజపతినగరంలో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, పడాల అరుణమ్మ గారి నివాసంలో కేకును కట్ చేసి సంబరాలు నిర్వహించబడ్డాయి. అనంతరం, మహిళలను సన్మానించారు. ఈ సందర్భంగా, పడాల అరుణ మాట్లాడుతూ, నేటి సమాజంలో మహిళల పట్ల ఇంకా అసమానతలు, అణచివేత కొనసాగుతుందని పేర్కొన్నారు. మహిళలు అన్ని రంగాల్లో ముందుకు రావాలంటే, విద్య, ఉద్యోగం, వ్యాపారం మరియు రాజకీయాల్లో సరైన భాగస్వామ్యం ఉండాలి అని సూచించారు. "మహిళను బలపరిచే తక్షణమే ఒక కుటుంబాన్ని బలపరుస్తుంది. ఒక కుటుంబం బలంగా ఉంటే, అది సమాజాన్ని అభివృద్ధి చేయడానికి పటిష్టంగా ఉంటుంది," అని ఆమె వ్యాఖ్యానించారు. "సమాజంతో ఆనందంగా ముందుకు వెళ్లడానికి, ప్రతి మహిళను గౌరవించాల్సిన అవసరం ఎంతో ఉంది," అని పడాల అరుణమ్మ గారు తెలిపారు. ఆమె పార్టీ కోసం పనిచేస్తున్న వీర మహిళల ఆకాంక్షలను, సామాజిక బాధ్యతను అభినందించారు. ఈ కార్యక్రమంలో పడాల అరుణని వీర మహిళలు సన్మానించారు. ఈ కార్యక్రమంలో జనసేన గజపతినగరం మండల అధ్యక్షులు మునకాల జగన్నాథ రావు, దత్తిరాజేరు మండల అధ్యక్షులు చప్ప అప్పారావు, జనసేన పార్టీ నాయకులు, రైతు సంస్థల నీటి వినియోగదారుల సంఘం ప్రాజెక్టు కమిటీ డైరెక్టర్ తాళ్లపూడి సౌమిత్రి త్రివేది, ఐటీ విభాగం కోఆర్డినేటర్ బోడసింగి సునీల్, ఉమ్మడి జిల్లా కార్యనిర్వాహక కమిటీ సభ్యులు మామిడి దుర్గాప్రసాద్, మండల లక్ష్మనాయుడు, రాపాక సాయి సురేష్, యాట్ల తిరుపతి రావు, యశ్వంత్, మండలానికి చెందిన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు శరణ్య, రూపా దేవి, ఉమా, పరమేశ్వరి, ధనలక్ష్మి, వరలక్ష్మి, కుమారి, పతివాడ లక్ష్మి, రమ, రాధా పాల్గొన్నారు.



## మగువలే సృష్టికి మూలం: గాదె



శతఘ్ని న్యూస్: గుంటూరు జనసేన పార్టీ జిల్లా కార్యాలయంలో ఉమ్మడి గుంటూరు జిల్లా జనసేన పార్టీ అధ్యక్షుడు గాదె వెంకటేశ్వరావు ఆధ్వర్యంలో ప్రపంచ మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలకు ముఖ్య అతిథులుగా గుంటూరు పశ్చిమ నియోజకవర్గ శాసనసభ్యులు గళ్ళ మాధవి, టైమ్స్ ఆఫ్ ఇండియా వారిచే బెస్ట్ సర్వీస్ అవార్డు గెలుచుకున్న ప్రముఖ వైద్యులు డాక్టర్ ఎం. కవిత, గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా, పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే గళ్ళ మాధవి గారు మాట్లాడుతూ, కూటమి ప్రభుత్వం మహిళల అభివృద్ధికి కట్టుబడి ఉందని, మహిళా సాధికారత కోసం సూపర్ సిక్స్ పథకాల్లో భాగంగా ఆడబిడ్డ నిధి, మహిళలకు ఉచిత బస్సు, తల్లికి వందనం వంటి కార్యక్రమాలు, అలాగే పారిశ్రామికవేత్తలుగా ఎదగడానికి సబ్సిడీలు కూడా అందిస్తుందని వివరించారు. తదుపరి, టైమ్స్ ఆఫ్ ఇండియా బెస్ట్ సర్వీస్ అవార్డు గ్రహీత డాక్టర్ ఎం. కవిత మాట్లాడుతూ, కుటుంబాన్ని మరియు సమాజాన్ని తీర్చిదిద్దడంలో మగవలే కీలక పాత్ర పోషించాల్సిన బాధ్యత వున్నారని, సరైన పద్ధతిలో పిల్లలను పెంచడం ద్వారా సమాజం కూడా మంచిగా ఉంటుంది అన్నారు. ఇంతే కాకుండా, మనం స్త్రీలతో ఎలా ప్రవర్తించాలో మగ పిల్లలకు చెప్పాలి అని తెలిపారు. ఈ కార్యక్రమంలో గాదె వెంకటేశ్వరావు మాట్లాడుతూ, "మగువలే సృష్టికి మూలం" అని అన్నారు. ఈ సృష్టి కేవలం వారు వలన నడుస్తుందని చెప్పారు. అలాగే, మహిళల కోసం ప్రత్యేక దినోత్సవం నిర్వహించడం మాత్రమే కాకుండా, ప్రతి రోజు మహిళల దేనని, వారు లేకుండా రోజు గడిచే పరిస్థితి లేదని చెప్పారు. మహిళలు అన్ని రంగాల్లో రాణించి, పారిశ్రామికవేత్తలుగా, రాజకీయ నాయకులుగా ఎదగాలని ఆకాంక్షించారు. గాదె వెంకటేశ్వరావు గారు మరిన్ని వివరాలు తెలియజేస్తూ, జనసేన పార్టీ మహిళలు కోసం పెద్దపీట వేస్తుందని, పవన్ కళ్యాణ్ గారి ఇష్టంతో వీర మహిళా విభాగం ఏర్పాటు చేయబడిందని, మగవారికి సమానమైన అవకాశాలు కల్పించాలని చెప్పారు. వారు ఇటీవల గుంటూరు మున్సిపల్ కార్పొరేషన్‌లో 16వ డివిజన్ కార్పొరేటర్ దాసరి లక్ష్మీ దుర్గని జనసేన పార్టీ తరపున స్టాండింగ్ కౌన్సిల్ నెంబర్‌గా ఎన్నుకున్నారని చెప్పారు. ఈ కార్యక్రమంలో జనసేన పార్టీ సీనియర్ నాయకులు చందు సాంబశివరావు మాట్లాడుతూ, మహిళల పాత్ర సమాజ నిర్మాణంలో కీలకమని, వారు అన్ని రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని, రాబోయే రోజుల్లో మరిన్ని రంగాల్లో పురుషులను మించి పోటీ చేసి విజయం సాధించాలని అన్నారు. ఈ వేడుకలో కృష్ణ పెన్న రీజినల్ మహిళా కో–ఆర్డినేటర్ బోనీ పార్వతి నాయుడు, కోఆర్డినేషన్ కమిటీ సభ్యులు పాకనాటి రమాదేవి, జిల్లా ఉపాధ్యక్షులు బిట్రగుంట మల్లికా, మహిళా కార్పొరేటర్లు, జనసేన పార్టీ జిల్లా మరియు పట్టణ విభాగాల మహిళా నాయకులు, వీర మహిళలు, మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025





## తిరుపతిలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం

శతఘ్ని న్యూస్: తిరుపతి, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా తిరుపతిలోని రాస్ బిల్డింగ్‌లో డాక్టర్ సి. రమణయ్య ఆధ్వర్యంలో ఘనంగా వేడుకలు నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా తిరుపతి ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు, తిరుపతి అర్బన్ ఎమ్మార్వో భాగ్యలక్ష్మి పాల్గొన్నారు. మహిళలు పెద్దఎత్తున విచ్చేసి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేసారు.



## రాయచోటిలో అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు



శతఘ్ని న్యూస్: రాజంపేట పార్లమెంట్ నియోజకవర్గం జనసేన పార్టీ నాయకులు రామ శ్రీనివాస్ మరియు టిడిపి బీసీ సాధికార సమితి పాల ఏకరి రాష్ట్ర కన్వీనర్ గురిగింజ కుంట శివప్రసాద్ నాయుడు వారు అందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. అన్నమయ్య జిల్లా కేంద్రం రాయచోటి పట్టణం భాను హరి రెసిడెన్సీలో ఈ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. "తల్లిగా, భార్యగా, చెల్లిగా, కుమార్తెగా మీరు చేసే త్యాగాలు ఎంతో విలువైనవి. మీరు చూపించే ఆప్యాయత, అనురాగం, శాంతి భావం, సహనం మరియు ఓపిక కుటుంబాన్ని ఆనందంగా, శాంతిగా తీర్చిదిద్దే విలక్షణ లక్షణాలు. మీరు చేయని త్యాగం లేనిదే కుటుంబాలు సాధ్యం కాదు. మీ కృషి అనేక రంగాలలో విజయాలను సాధిస్తుంది. మీకు ఆనందం, శాంతి మరియు అభివృద్ధి కాంక్షించి, అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తున్నాం." ఈ కార్యక్రమంలో రాయచోటి చిరంజీవి యువత అధ్యక్షుడు చిన్నారి జయరాం, రాయచోటి జనసేన యూత్ లీడర్ బుల్లెట్ విజయ్, జనసేన పగడాల రాజేష్, నిమ్మనపల్లె పవన్ కుమార్, శ్రీకాంత్ రెడ్డి, గురిగింజ కుంట శివకుమార్ నాయుడు, జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మల్లూరు సునీతమ్మ, లక్ష్మమ్మ, సింధు, చాగలమరి లావణ్య, బండ్రె నారాయణమ్మ మరియు ఇతర ప్రముఖులు పాల్గొన్నారు.

## "ఛలో పిఠాపురం" పోస్టర్ విడుదల

శతఘ్ని న్యూస్: జనసేన ఐటీ విభాగం ఆధ్వర్యంలో, ఐటీ వింగ్ ఛైర్మన్ మిరియాల శ్రీనివాస్ ఆదేశాల మేరకు "ఛలో పిఠాపురం" పోస్టర్ విడుదల చేయడం జరిగింది. 11 సంవత్సరాల సుదీర్ఘ పోరాటంలో పవన్ కళ్యాణ్ తో కలిసి అనేక పోరాటాల్లో పాల్గొన్న ఐటీ విభాగం, ఇప్పుడు పెద్ద ఎత్తున తరలి రావాలని మరియు ఈ కార్యక్రమాన్ని విజయవంతంగా నిర్వహించడానికి ఐటీ విభాగం తరుపున పిలుపునివ్వడం జరిగింది.



## మహిళలు అన్ని రంగాల్లో రాణించాలి

**జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాలు రామయ్య**




శతఘ్ని న్యూస్: రాజంపేట, సిద్దవటం, మహిళలు అన్ని రంగాల్లో రాణిస్తేనే దేశం అభివృద్ధి పథంలోకి వెళుతుందని జనసేన రాష్ట్ర చేనేత వికాస కార్యదర్శి రాటాల రామయ్య పేర్కొన్నారు. శనివారం మండలంలోని ఉప్పరపల్లి జనసేన పార్టీ కార్యాలయంలో రామయ్య మాట్లాడుతూ.. సమాజంలో మహిళ ఎంతో కీలకమని మహిళా శక్తి వెలకట్టలేనిదని మహిళలు అన్ని రంగాల్లో పోటీపడి రాణిస్తున్నారన్నారు. ఏ ప్రతి ఒక్కరూ, స్త్రీలను గౌరవించాలని ఆయన తెలియజేశారు.

## జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరించిన రాజాం అడ్ హక్ కమిటీ సభ్యులు

శతఘ్ని న్యూస్: రాజాం నియోజకవర్గం జనసేన పార్టీ కార్యాలయంలో అడ్ హక్ కమిటీ సభ్యుల ఆధ్వర్యంలో జనసేన పార్టీ 12వ ఆవిర్భావం సందర్భంగా "ఛలో పిఠాపురం" పోస్టర్ ఆవిష్కరించబడింది. 2014 మార్చి 14న, పవన్ కళ్యాణ్ సేవా దృక్పథంతో మరియు అభివృద్ధి లక్ష్యంగా జనసేన పార్టీని స్థాపించారు. మార్చి 14 న, పిఠాపురం నియోజకవర్గం చిత్రాడ గ్రామంలో 12వ ఆవిర్భావ సభ నిర్వహించబడుతుంది. ఈ సభకు రాజాం నియోజకవర్గం నాలుగు మండలాల నుండి జనసేన నాయకులు, జనసైనికులు, వీర మహిళలు, కార్యకర్తలు, మరియు అభిమానులు పెద్ద ఎత్తున హాజరై సభను విజయవంతంగా నిర్వహించాలని రాజాం నియోజకవర్గం అడ్ హక్ కమిటీ సభ్యులు యు.పి. రాజు, గొర్లె గోవిందరావు, సైడల జగదీశ్, రెడ్డి బాలకృష్ణ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నాలుగు మండలాల నాయకులు మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025





## బద్వేల్ లో ఆవిర్భావ దినోత్సవ సన్నాహక సమావేశం



శతఘ్ని న్యూస్: బద్వేల్, జనసేన పార్టీ ఆవిర్భావ దినోత్సవ వేడుకల సందర్భంగా, మార్చి 14న పిఠాపురంలో నిర్వహించనున్న "ఛలో పిఠాపురం" కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి, కడప జిల్లా బద్వేల్ నియోజకవర్గంలో ప్రత్యేక ఆత్మీయ సమావేశం ఏర్పాటు చేయటం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా జనసేన పార్టీ ఉమ్మడి కడప జిల్లా కో–ఆర్డినేటర్ మరియు కడప అసెంబ్లీ ఇంచార్జ్ సుంకర శ్రీనివాస్ హాజరై, "ఛలో పిఠాపురం" పోస్టర్‌ను ఆవిష్కరించారు. అనంతరం సుంకర శ్రీనివాస్ మాట్లాడుతూ, "పిఠాపురం సభ జనసేన పార్టీ రాజకీయ ప్రస్థానంలో ఒక కీలక ఘట్టమని తెలిపారు, మరియు బద్వేల్ నియోజకవర్గ స్థానిక అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా కడప జిల్లాలోని ప్రతి జనసైనికుడు, కార్యకర్త, వీర మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొని ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని" సమావేశం ద్వారా, పార్టీ కార్యకర్తలకు స్పష్టమైన మార్గదర్శకత్వం అందించి, "ఛలో పిఠాపురం" అనే నినాదంతో బద్వేల్ నియోజకవర్గ నుంచి ఆవిర్భావ సభకు పెద్దఎత్తున పాల్గొనాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సభ అతిథిగా రాష్ట్ర కార్యదర్శి తాతంశెట్టి నాగేంద్ర పాల్గొన్నారు. ఈ కార్యక్రమనికి ప్రచార కమిటీ కో–ఆర్డినేటర్ పత్తి విశ్వనాథ్, కడప నగర అధ్యక్షులు బోరెడ్డి నాగేంద్ర, బద్వేల్ నియోజకవర్గ పీఓసి బసవి రమేష్, తుడిమెళ్ళ మురళీ, పండ్రా రంజిత్, అజయ్ వర్మ, ఆలీ మరియు బద్వేల్ నియోజకవర్గ జనసైనికులు, కార్యకర్తలు తదితరులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

## నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలి – ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి




**ఏ.కే.యూ. ఆధ్వర్యంలో 6కే రన్ జెండా ఊపి ప్రారంభించిన వి.సి.**

శతఘ్ని న్యూస్: మారుతున్న కాలానికి అనుగుణంగా నేటి మహిళలు అన్ని రంగాల్లో ముందుండాలని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ డి.వి.ఆర్. మూర్తి అన్నారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా శనివారం, ఒంగోలు లోని ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణంలో స్పోర్ట్స్ అధారిటీ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ కార్యక్రమాన్ని పురస్కరించుకొని, వారంరోజుల పాటు జరుగుతున్న ఫిట్ ఇండియా కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని ప్రసంగించారు. ఈ కార్యక్రమం ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం డిప్యూటీ డైరెక్టర్ డాక్టర్ ఐ.దేవీ వర ప్రసాద్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించబడింది. ఈ సందర్భంగా ప్రొఫెసర్ మూర్తి మాట్లాడుతూ, అన్ని రంగాలలో మహిళలు పురోగతిని సాధిస్తున్నారని, ప్రత్యేకించి విద్య, ఉద్యోగ, వ్యాపార రంగాల్లో పురుషులతో సమానంగా పోటీ పడుతున్నారని తెలిపారు. శాస్త్ర, సాంకేతిక, సామాజిక, ఆర్థిక, రాజకీయ రంగాలలో మహిళలు ముందుండాలని ఆకాంక్షించారు. డాక్టర్ దేవీ వర ప్రసాద్ మాట్లాడుతూ, మదర్ థెరిస్సా, సరోజినీ నాయుడు, సునీత విలియమ్స్ లాంటి మహిళా మూర్తులను స్ఫూర్తిగా తీసుకుని, ప్రత్యేకంగా కళాశాల యువతులు మరియు పాఠశాలల బాలికలు అన్ని రంగాలలో ముందుకు సాగాలని అన్నారు. ఆంధ్ర కేసరి యూనివర్శిటీ తరుపున 6కే రన్ కార్యక్రమాన్ని ప్రొఫెసర్ మూర్తి జెండా ఊపి లాంఛనంగా ప్రారంభించారు. ఈ ర్యాలీ ఆంధ్ర కేసరి యూనివర్శిటీ నుంచి ప్రారంభమై, మినీ స్టేడియం, భాగ్యనగర్ నాలుగో లైన్, రిమ్స్ వైద్యశాల, నెల్లూరు బస్టాండు, రామ్ నగర్ నాలుగో లైన్, ఇన్కమ్ ట్యాక్స్ కార్యాలయం, బిలాల్ రెస్టారెంట్, నవోదయ స్కూల్ మార్గం గుండా తిరిగి ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ప్రాంగణానికి చేరుకుంది. ఈ సందర్భంగా, యువతులు మరియు మహిళలు ప్లకార్డులు ప్రదర్శిస్తూ, మహిళాభ్యుదయం మరియు మహిళా దినోత్సవ ప్రాధాన్యతను తెలియజేస్తూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో ఏ.కే.యూ ఎం.ఎడ్ విభాగం సహాయ ఆచార్యురాలు డాక్టర్ అమృతవల్లి, శ్రీ నాగార్జున డిగ్రీ కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ వసంత లక్ష్మీ, మహిళా అధ్యాపకులు ఏ.సిరితేజ, పి.నాగలక్ష్మి, ఆంధ్ర కేసరి యూనివర్శిటీ ఫిజికల్ ఎడ్యుకేషన్ విభాగం సహాయ ఆచార్యుడు ఆడపాల వెంకటేశ్వర్లు, బి.పి.ఎడ్, ఎం.పి.ఎడ్ విద్యార్థినులు పాల్గొన్నారు.

## ప్రతీ ఆడబిడ్డలో అమ్మను చూద్దాం: ఆళ్ళ హరి



శతఘ్ని న్యూస్: గుంటూరు, స్త్రీ లేనిదే సృష్టి లేదని, ప్రతీ ఆడబిడ్డలో అమ్మను చూసుకుందామని జిల్లా జనసేన అధికార ప్రతినిధి ఆళ్ళ హరి అన్నారు. మహిళా దినోత్సవం సందర్భంగా బ్రెస్ట్ క్యాన్సర్ నిపుణురాలు డాక్టర్ ఆరే ప్రియాంకను జనసేన నేతలు ఘనంగా సన్మానించారు. మహిళలకు అత్యంత ప్రాణాపాయంగా మారిన బ్రెస్ట్ క్యాన్సర్ పై అవగాహన కల్పిస్తూ ఎంతోమందిని క్యాన్సర్ ముప్పు నుంచి కాపాడిన డాక్టర్ ఆరె ప్రియాంకను సన్మానించటం ఆనందంగా ఉందన్నారు. ప్రస్తుత పరిస్థితుల్లో ప్రతీ మహిళా ధైర్యానికి ప్రతీక అయిన ఝాన్సీ లక్ష్మి భాయ్ ని ఆదర్శంగా తీసుకోవాలన్నారు. కొన్ని రంగాల్లో పురుషుల కన్నా మహిళలే బాగా రాణిస్తున్నారని అందుకు ప్రత్యక్ష నిదర్శనం అంతరిక్షంలోనే ఇప్పటికీ ఉన్న సునీతా విలియమ్స్ అంటూ కొనియాడారు. అత్యాచారాలు, లింగ వివక్ష, అసమానతలు లేని సమాజం కోసం ప్రతీ ఒక్కరూ కృషి చేయాలని ఆళ్ళ హరి కోరారు. ఈ కార్యక్రమంలో రోహిణి, రెల్లి యువ నేత సోమి ఉదయ్ కుమార్, జనసేన నేతలు మెహబూబ్ బాషా, కోలా అంజి, నరసింహ రెల్లి, వడ్డె సుబ్బారావు, నందూరి స్వామి, సోమి మహేష్ తదితరులు పాల్గొన్నారు.

## 68వ వార్డులో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా జనసేన పార్టీ గాజువాక నియోజకవర్గం 68వ వార్డ్ అధ్యక్షురాలు మాకా షాలిని 68వ వార్డు జీవీఎంసీ పారిశుద్ధ్య మహిళా కార్మికులకు మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ వారికి గంధం పూసి బొట్టు పెట్టి సత్కరించి చీరలు, తాంబూలం, గాజులు, మాస్కులు, హ్యాండ్ గ్లౌజెస్ మరియు స్వీట్స్ అందజేయడం జరిగింది.




## ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశ ఏర్పాట్ల పరిశీలన..!

శతఘ్ని న్యూస్: నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో 10వ తేదీన జరగబోయే ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశానికి కొబ్బరికాయ కొట్టి స్టేజ్ పనులు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి, మండల అధ్యక్షులు వెలగా సుధాకర్, మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి పాల్గొన్నారు. జనసేన పార్టీ నుండి 20 మంది శాసన సభ్యులు ఈ కార్యక్రమంలో పాల్గొని, మార్చి 14వ తేదీన పిఠాపురం చిత్రాడలో జరిగే ఆవిర్భావ దినోత్సవాన్ని విజయవంతంగా జరపడానికి దిశా నిర్దేశం చేయనున్నారు. నక్కపల్లి మండలం గొడిచెర్ల గ్రామంలో 10వ తేదీన జరగబోయే ఉమ్మడి విశాఖ జిల్లా ఆత్మీయ సమావేశానికి సంబంధించి సభా స్థలం మరియు స్టేజ్ పనులను పరిశీలించారు. ఈ కార్యక్రమంలో పాయకరావుపేట నియోజకవర్గ పరిశీలకులు మల్లాడి రాజేంద్ర ప్రసాద్, నియోజకవర్గ ఇన్చార్జి గెడ్డం బుజ్జి, తోట నగేష్, నీటి కాలువ అధ్యక్షులు గెడ్డం చైతన్య, గెడ్డం ఆకాష్, నాలుగు మండలాల అధ్యక్షులు వెలగా సుధాకర్, యగదాసు నానాజి, పప్పుల శివ, సింగంపల్లి శ్రీనివాసరావు, జిల్లా ప్రధాన కార్యదర్శి దేవవరపు రఘు, జిల్లా కార్యదర్శి పల్లి దుర్గారావు, జగ్గన్నదొర, నక్కపల్లి మండల ఉపాధ్యక్షులు నల్లల రత్నాజి, ఎంపీటీసీ మాకినీడి చిట్టిబాబు, తుమ్మల శ్యామ్, తమ్మల గణేష్, కె శ్రీను తదితరులు పాల్గొన్నారు.





జనసేన పార్టీ




నా సేన కోసం
నా వంతు
WHAT INSPIRED YOU TO DONATE TO
JANASENA PARTY
PLEASE SCAN TO
DONATE
మీ విరాళాన్ని ఈ క్రింద ఇచ్చిన QR కోడ్ లేదా
క్రింది లింక్ ద్వారా అందించండి.
https://donations.janasenaparty.org
Beneficiary Name: JanaSena Party
Beneficiary Account No: 99933357111555
IFSC Code : HDFC0002413
HDFC Bank SWIFT Code: HDFCINBB
ప్రపంచ దేశాల NRI కలయిక
JSP GLOBAL TEAM
శతఘ్ని న్యూస్

# శతఘ్ని న్యూస్

జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025







## సి.ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం



శతఘ్ని న్యూస్: ఏలూరు సర్ సి.ఆర్ రెడ్డి డిగ్రీ కళాశాల ఆడిటోరియంలో జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకల్లో ఏలూరు ఇంచార్జ్ మంత్రి వర్యులు, రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు నాదెండ్ల మనోహర్ తో కలిసి హాజరైన ఏలూరు పార్లమెంటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో ఏలూరు శాసనసభ్యులు బడేటి రాధాకృష్ణయ్య (చంటి), ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు, మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, జిల్లా కలెక్టర్ శ్రీమతి వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ శ్రీమతి ధాత్రి రెడ్డి, జనసేన నాయకులు నారా శేషు, రాఘవయ్య చౌదరి, శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా పోలీస్ విశ్రాంతి బ్యారక్ నూతన భవన శంకుస్థాపన

శతఘ్ని న్యూస్: ఏలూరు 32వ డివిజన్ పరిధిలోని జిల్లా పోలీస్ కార్యాలయంలో రూ.64.08 లక్షలు ఎంపీ నిధులతో చేపడుతున్న పోలీస్ విశ్రాంతి బ్యారక్ నూతన భవనం నిర్మాణానికి ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రి నాదెండ్ల మనోహర్ తో కలసి శంకుస్థాపన చేసిన ఏలూరు పార్లమెంటు ఎంపీ పుట్టా మహేష్ కుమార్ యాదవ్. ఈ కార్యక్రమంలో ఏలూరు ఎమ్మెల్యే బడేటి రాధాకృష్ణయ్య (చంటి), మున్సిపల్ కార్పొరేషన్ చైర్మన్ షేక్ నూర్జహాన్ పెదబాబు, జడ్పీ చైర్మన్ ఘంటా పద్మశ్రీ ప్రసాద్, ఏపీఎస్ ఆర్టీసీ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన ఇంచార్జీ రెడ్డి అప్పలనాయుడు, జిల్లా కలెక్టర్ వెట్రిసెల్వి, జాయింట్ కలెక్టర్ ధాత్రి రెడ్డి, టిడిపి జిల్లా అధ్యక్షులు గన్నీ వీరాంజనేయులు, డిఐజి అశోక్ కుమార్, ఎస్పి శివ ప్రతాప్ కిషోర్, జనసేన నాయకులు నారా శేషు, రాఘవయ్య చౌదరి, శిరిపల్లి శివరామకృష్ణ ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. పోలీసు అధికారులు ప్రజాప్రతినిధులకు గౌరవ వందనంతో ఘన స్వాగతం పలికారు.



## నాదెండ్లకు ఘనస్వాగతం పలికిన రెడ్డి అప్పల నాయుడు



శతఘ్ని న్యూస్: ఏలూరు జిల్లా పోలీస్ కార్యాలయంలో పురుషులు మరియు మహిళల కోసం విశ్రాంతి బ్యారక్ నిర్మాణం, రూ 64.08 లక్షల నిధులతో శంకుస్థాపన మరియు మహిళా దినోత్సవ వేడుకల నిమిత్తం ఏలూరు విచ్చేసిన రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు, ఏలూరు జిల్లా ఇంచార్జ్ మంత్రివర్యులు నాదెండ్ల మనోహర్ కి రెవెన్యూ అతిథి గృహం వద్ద ఏపీఎస్ ఆర్టీసీ విజయవాడ జోనల్ చైర్మన్, ఏలూరు నియోజకవర్గ జనసేన పార్టీ ఇంచార్జీ రెడ్డి అప్పల నాయుడు ఘన స్వాగతం పలకడం జరిగింది.

## సన్నాహక సమావేశానికి హాజరు కావాలని శివదత్ బోడపాటి పిలుపు



శతఘ్ని న్యూస్: ఆంధ్ర రాష్ట్ర సివిల్ సప్లైస్ కార్పొరేషన్ డైరెక్టర్, జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి, వారాహి వాలంటీర్స్ కమిటీ ఇంచార్జ్ బోడపాటి శివదత్ శనివారం పాయకరావుపేట నియోజకవర్గానికి చెందిన నక్కపల్లి మరియు కోటవురట్ల మండలాల జనసేన పార్టీ కార్యాలయాలలో పలువురు ముఖ్య నాయకులతో మరియు మీడియా వారితో సమావేశమై, మార్చ్ 14 వ తేదీన జరగబోవు ఆవిర్భావ సమావేశం కోసం ఉమ్మడి విశాఖ జిల్లా నియోజకవర్గాల ముఖ్య నాయకులతో నాదెండ్ల మనోహర్ అధ్యక్షతన జరగబోవు సన్నాహక సమావేశానికి హాజరు కావాల్సిందిగా తెలియపరిచారు. ఈ సమావేశంలో పాల్గొన్న వారు రాజు బంగారి, బత్తిన గోవిందరావు, మహేష్, రాము, గబ్బర్ సింగ్ (నాగేశ్వరరావు), బత్తుల బాబూరావు, జగదీష్, రంగా, బద్రి, రాంబాబు, నగేష్, శివ, అరుణ్ తదితరులు పాల్గొన్నారు.

## సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ

శతఘ్ని న్యూస్: రాజోలు, ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు జరిగిన సీఎం రిలీఫ్ ఫండ్ చెక్కుల పంపిణీ కార్యక్రమంలో భాగంగా 22 మంది లబ్ధిదారులకుగానూ రూ.30,91,395/– విలువ చేసే చెక్కులను రాజోలు ఎమ్మెల్యే దేవ వరప్రసాద్ పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఎన్డీఏ కూటమి నాయకులు పాల్గొన్నారు




## నెల్లూరు జనసేన కార్యాలయంలో ఘనంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవ వేడుకలు

కోలాటమాడిన వీర మహిళలు

శతఘ్ని న్యూస్: నెల్లూరు, నేటి పోటీ ప్రపంచంలో మహిళలు ప్రతి రంగంలోనూ ముందుకు సాగాలని జనసేన పార్టీ జిల్లా సీనియర్ నాయకుడు నూనె మల్లికార్జున యాదవ్ ఆకాంక్షించారు. శనివారం అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని నెల్లూరు గోమతి నగర్ లోని జనసేన పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మొదట మహిళల అభివృద్ధి అభ్యున్నతి ఆర్థిక సామాజిక రాజకీయంగా మెరుగుపడితే దేశం సుభిక్షంగా ఉంటుందని ఆయన అన్నారు. జనసేన పార్టీ లోని వీర మహిళలు నిరంతరం ప్రజాసేవ చేస్తూ మహిళా సమస్యలపై స్పందిస్తున్న తీరు అభినందనీయమన్నారు. ఎక్కడ మహిళలు గౌరవింపబడతారో అక్కడ దేవతలు కొలువు తీరుతారన్న మాట సత్యమన్నారు. నేడు మహిళలు అనేక రంగాలలో పురుషులతో పోటీ పడుతూ ముందుకు సాగుతున్న తీరు వారి సమర్థతకు ప్రతీక అన్నారు. ఎందరో ఆదర్శ మహిళలను భారతదేశం అందించిందన్నారు. అనంతరం జిల్లా కార్యదర్శి గునుకుల కిషోర్ మాట్లాడుతూ కుటుంబ బాధ్యతలు నిర్వర్తించే స్థాయి నుంచి దేశ పరిపాలనా బాధ్యతలు నిర్వహించే స్థాయికి ఎదిగిన మహిళలను చూస్తే గర్వంగా ఉంది. ఇందుకు ఉత్తమ ఉదాహరణ మన దేశ రాష్ట్రపతి శ్రీమతి ద్రౌపది ముర్ము గారు. మారుమూల పంచాయతీ స్థాయి నుంచి భారతదేశ రాష్ట్రపతిగా ఎదిగిన ఆమె ప్రస్థానం ఎంతో స్ఫూర్తిదాయకం. వీరమహిళలూ మీరు ఒంటరిగా లేరు... మీ బలానికి, మీ లక్ష్యాలకు మేమంతా తోడుగా ఉంటాం, మనం కలిసికట్టుగా నడిస్తే – జనసేన పార్టీ ఒక బలమైన శక్తిగా మారుతుందని అన్నారు. ఈ సందర్భంగా కేక్ కటింగ్ చేశారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని జరిగిన వేడుకల్లో జనసేన పార్టీ కార్యాలయంలో ప్రత్యేకంగా మహిళలు కోలాట ప్రదర్శన నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు గునుకుల కిషోర్, కృష్ణారెడ్డి శేఖర్ రెడ్డి, రవికుమార్ జమీర్, వీర మహిళలు గునుకుల విజయలక్ష్మి, రాధమ్మ కస్తూరమ్మ, నందిని, విజయలక్ష్మి, తదితరులు పాల్గొన్నారు.



SRI TV
# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం
ఆదివారం, 09 మార్చి 2025




## వాసగిరిపై వైసిపి నాయకుల వ్యాఖ్యలు ఖండించిన జనసేన నాయకులు



శతఘ్ని న్యూస్: గుంతకల్, కసాపురం రోడ్డు, స్థానిక వాసగిరి మణికంఠ క్యాంప్ కార్యాలయంలో జనసేన నాయకులు పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా, గుంతకల్ పట్టణం, మండల జనసేన శ్రేణులు మాట్లాడుతూ, వాసగిరి మణికంఠ మంచితనం, ఆయన సేవా సత్కార్యాలు మరియు నాయకత్వ లక్షణాలు గురించి వివరించారు. "ఉన్నత విద్యావంతుడు, వ్యాపారవేత్త, సేవాతత్పరుడు, అన్నింటికీ మించి మెగా కుటుంబానికి వీర విధేయుడు అయిన వాసగిరి మణికంఠ విధేయత గురించి నియోజకవర్గం ప్రజలకు తెలుసు. జనసేన పార్టీ ఆవిర్భావం నుండి, మన అధినేత పవన్ కళ్యాణ్ పిలుపు మేరకు, ఆయన్ను గుంతకల్ నుండి జిల్లా కార్యదర్శిగా నియమించారు. ఆ తర్వాత నాలుగు సంవత్సరాలు పార్టీ కష్ట కాలంలో గుంతకల్ నియోజకవర్గంలో పార్టీని చురుగ్గా ముందుకు తీసుకుని వెళ్లారు. 2024 నవంబర్ లో ఆయన గుంతకల్ నియోజకవర్గంలో జనసేన పార్టీ బాధ్యుడిగా నియమితులయ్యారు," అన్నారు. వాసగిరి మణికంఠ, తన ఆరోగ్యం బాగా లేకపోయినా, గుంతకల్ నియోజకవర్గంలోని కూటమి ఎమ్మెల్యే గెలుపు కోసం నిస్వార్థంగా కృషి చేసిన విధానాన్ని కూటమి నాయకులు మెచ్చుకున్నారు. "కరోనా విపత్కర సమయంలో, గుంతకల్ నియోజకవర్గం చిరంజీవి ఉచిత ఆక్సిజన్ బ్యాంకు ఇంచార్జిగా సమర్థవంతంగా బాధ్యతలు నిర్వహించి, ప్రాణవాయువు అందక ఇబ్బంది పడుతున్న కరోనా బాధితులకు అండగా నిలిచారు. ఆయన సేవా కార్యక్రమాలు, కోవిడ్ సమయంలో వందలాది మందికి అన్నదానం, నిత్యావసర సరుకులు అందించడం, పవన్ కళ్యాణ్ జన్మదినాన్ని పురస్కరించుకొని ప్రభుత్వ ఆసుపత్రికి ఆక్సిజన్ వెంటిలేటర్ వితరణ చేయడం, తదితర సేవా కార్యక్రమాలు అపారమైనవి," అని సభా సభ్యులు చెప్పారు. ఇలాంటి నిజాయితీ గల నాయకుని విమర్శించడం, "వైసీపీ నాయకులు భవిష్యత్తులో తమ అవినీతి (భూకబ్జాలు, మట్టి మరియు ఇసుక దోపిడీ) బయటపడకుండా విమర్శిస్తున్నారని" జనసేన శ్రేణులు వ్యాఖ్యానించారు. ఈ సమావేశంలో, జనసేన పార్టీ పట్టణ అధ్యక్షుడు బండి శేఖర్, మండల అధ్యక్షుడు పురుషోత్తం, జిల్లా కార్యక్రమాల నిర్వహణ కమిటీ సభ్యుడు శ్రీ పవర్ శేఖర్, చిరంజీవి యువత అధ్యక్షుడు పాండు కుమార్, జనసేన వీర మహిళ బండి చంద్రకళ, సీనియర్ నాయకులు కసాపురం నందా, కథల వీధి అంజి, గాజుల రాఘవేంద్ర, ధోనిముక్కల విజయ్, సుబ్బయ్య, సుంకర నాగరాజు, ముద్దులపురం ప్రసాద్, అమర్, అఖిల్, పామయ్య, ధనుంజయ, కసాపురం రామాంజనేయులు, మురళి, మల్లి, బ్రహ్మయ్య, హేమంత్, ఆటో రామకృష్ణ, అనిల్ కుమార్, బి.వంశీ, నెలగొండ పవన్, మధు, అశోక్, తదితరులు పాల్గొన్నారు.

## కొత్తవలసలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ

శతఘ్ని న్యూస్: ఎస్.కోట, కొత్తవలసలో జనసేన పార్టీ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ శనివారం ఎం.కే.విలాస్ హాల్లో జరిగింది. కొత్తవలస మండల పార్టీ అద్యక్షులు గొరపల్లి రవికుమార్, వేపాడ మండలం పార్టీ అద్యక్షులు సుంకర అప్పారావు ఆధ్వర్యములో జరిగిన జనసేన పార్టీ 12వ ఆవిర్భావ సభ పోస్టర్ ఆవిష్కరణ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన ఎస్.కోట నియోజకవర్గ జనసేన సీనియర్ నాయకులు వబ్బిన సన్యాసి నాయుడు పార్టీ సభ్యుల నుద్దేశించి ప్రసంగిస్తూ ఈ నెల 14 న పిఠాపురంలో జరుగుతున్న ఆవిర్భావ సభలో ప్రజా సమస్యలపైన, పార్టీ నిర్మాణముపైన, పార్టీ భవిష్యత్ ప్రణాళిక పైన, తీర్మానాలు చేసి ప్రకటించడం జరుగుతుందని. 100శాతం స్ట్రైక్ రేట్ తో 21 మంది ఎంఎల్ఏ లను, కూటమిని గెలిపించుకుని ఉప ముఖ్యమంత్రి పదవిని చేపట్టిన పవన కళ్యాణ్ పార్టీనీ బలోపేతం చేయడానికి ఆవిర్భావ సభను జయప్రదం చేయడం ఎంతో కీలకమని అన్నారు. కావున నియోజకవర్గంలో ఉన్న పార్టీ సభ్యులు, మెగా అభిమానుల, వీర మహిళలు, ప్రజలు పెద్దయెత్తున, ఆవిర్భావసభకు తరలివచ్చి జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పలువురు నాయకులు, జనసైనికులు హాజరయ్యారు.



## గూడూరు ఘనంగా జనసేన పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: గూడూరు నియోజకవర్గ జనసేన పార్టీ కార్యాలయంలో మహిళా దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ వేడుకలో వివిధ రంగాల్లో విశిష్ట సేవలు అందిస్తున్న మహిళలకు సత్కారం చేసినట్లు గూడూరు నియోజకవర్గ పీఓసి మోహన్ తెలిపారు. శనివారం జరిగిన ఈ వేడుకలో ఉమ్మడి నెల్లూరు జిల్లా ఉపాధ్యక్షులు తీగల చంద్రశేఖర రావు ఆధ్వర్యంలో మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకొన్నారు. ఈ సందర్భంగా మోహన్ మాట్లాడుతూ, భారత రాజ్యాంగం అందరికీ సమాన హక్కులు కల్పించిందని, ప్రత్యేకంగా మహిళలకు అనేక చట్టాలు ఉన్నాయని గుర్తుచేశారు. సమాజంలో విద్య, వైద్యం, సేవా రంగాలలో మహిళలు మరింత ముందుకు రావాలని ఆహ్వానించారు. అలాగే, రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబు నాయుడు మరియు ఉపముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్ మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం అందించనున్నట్లు ప్రకటించారు. ఈ వేడుకలో నర్సు శ్రీమతి వెంకటేశ్వరమ్మ, పారిశుద్ధ్య కార్మికులు శ్రీమతి వెంకట రమణమ్మ, శ్రీమతి అంజలి, మరియు వీరమహిళ శ్రీమతి తులసీ లను ఘనంగా సత్కరించి, చీరలు అందించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ప్రధాన కార్యదర్శి వంశీ కృష్ణ, ఉప్పు సాయికిరణ్, జనసేన నాయకులు మధుసూధన్, శశికుమార్, వసంత్ సాయి మరియు ఇతర నాయకులు పాల్గొన్నారు.

## శ్రీ భవాని హాస్పిటల్‌లో ఘనంగా మహిళా దినోత్సవ వేడుకలు

**ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు ఉచిత వైద్య శిబిరం నిర్వహణ**

**వివిధ రంగాలకు చెందిన పలువురు మహిళలను సత్కరించిన డాక్టర్ చంద్రశేఖర్**

**హాజరైన జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష**

శతఘ్ని న్యూస్: విజయవాడ, మహిళలు అన్ని రంగాల్లో ముందుకు సాగాలని, తమ ఆరోగ్యాన్ని కాపాడుకుంటూ కుటుంబానికి మరియు సమాజానికి సేవలు అందించాలని శ్రీ భవాని హాస్పిటల్ మేనేజింగ్ డైరెక్టర్ డాక్టర్ వెనిగళ్ళ చంద్రశేఖర్ అన్నారు. శనివారం, అంతర్జాతీయ మహిళా దినోత్సవం సందర్భంగా భవానిపురంలోని శ్రీ భవాని హాస్పిటల్‌లో మహిళా దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా, వివిధ రంగాలకు చెందిన పలువురు మహిళలను సత్కరించి, కేక్ కట్ చేసి మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చంద్రశేఖర్ మాట్లాడుతూ, "మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి ముడిపడి ఉందని" అన్నారు. మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకుని, ఈ నెల 8 నుంచి 10వ తేదీ వరకు తమ హాస్పిటల్‌లో ఉచిత వైద్య శిబిరం నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జనసేన పార్టీ నాయకురాలు తిరుపతి అనూష మాట్లాడుతూ, "సేవా దృక్పథంతో మహిళల ఆరోగ్యం పట్ల శ్రీ భవాని హాస్పిటల్ యాజమాన్యం చూపిస్తున్న శ్రద్ధ అభినందనీయమని" అన్నారు. "మహిళలు తరచూ తమ కుటుంబ సభ్యుల ఆరోగ్యం గురించి శ్రద్ధ వహిస్తుంటారు, కానీ తమ ఆరోగ్యాన్ని పట్టించుకోకపోతున్నారని" చెప్పారు. "మహిళలు ఆరోగ్యంగా ఉంటేనే ఆ కుటుంబం సంతోషంగా ఉంటుంది" అని వివరించారు. ప్రతి ఏడాది మార్చి 8న ప్రపంచ మహిళా దినోత్సవాన్ని ఘనంగా జరుపుకుంటున్న సందర్భంగా, ప్రపంచవ్యాప్తంగా అన్ని రంగాలలో విశేష కృషి చేస్తున్న మహిళలకు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలిపారు. మహిళలు సమాజ నిర్మాణంలో కీలక పాత్ర పోషిస్తూ, అన్ని రంగాల్లో అగ్రభాగాన నిలుస్తూ దేశ అభివృద్ధికి దోహదపడుతున్నారని చెప్పారు. "జనసేన పార్టీ స్థాపన నుంచి మహిళా సంక్షేమం, భద్రత, స్వయంసమృద్ధి కోసం పోరాటం చేస్తోంది" అని పేర్కొన్నారు. "మహిళలకు సమాన అవకాశాలు, రక్షణ, విద్యా, ఆర్థిక స్వావలంబన కల్పించేందుకు నిరంతరం కృషి చేస్తోంది," అని చెప్పారు. "మాతృశక్తిని మరింత స్థిరపరిచేందుకు మా పార్టీ మరిన్ని బలమైన చర్యలు తీసుకుంటుందని" తెలిపారు. మహిళా సాధికారతకు అడ్డంకులు తొలగించి, వారికి సమాన హక్కులు అందించే విధంగా మనం అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. మహిళలు మెరుగైన భవిష్యత్తు కోసం స్వప్నించే హక్కు కలిగి, ఆ స్వప్నాలను సాకారం చేసుకునే అవకాశం కలిగి ఉండాలన్నారు. ఈ సందర్భంగా, ప్రతి మహిళ మరింత ధైర్యంగా, ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ ఉపాధ్యాయురాలు జయశ్రీ, మ్యాథ్స్ ఉపాధ్యాయురాలు శశికళ తదితరులు, "సేవా దృక్పథంతో మహిళలకు వైద్య సేవలు అందిస్తున్న డాక్టర్ చంద్రశేఖర్ సేవలను కొనియాడారు." ఈ కార్యక్రమంలో శ్రీ భవాని హాస్పిటల్ చీఫ్ మెడికల్ అడ్మినిస్ట్రేటర్ ఎన్‌పి. దిలీప్ కుమార్, పలువురు వైద్యులు, సిబ్బంది, మరియు పెద్ద సంఖ్యలో మహిళలు పాల్గొన్నారు.



# శతఘ్ని న్యూస్
జనగళమే మా గళం

ఆదివారం, 09 మార్చి 2025




## జనసేనపార్టీ కువైట్ ఆధ్వర్యంలో ఆవిర్భావ దినోత్సవ పోస్టర్ ఆవిష్కరణ




శతఘ్ని న్యూస్: జనసేనపార్టీ కువైట్ ఆధ్వర్యంలో ఈ నెల 14వ తేదీన జరిగే జనసేనపార్టీ 12వ ఆవిర్భావ దినోత్సవ సభను పురస్కరించుకుని శనివారం జనసేనపార్టీ కువైట్ సభ్యులు అందరూ కలిసి ఛలో పిఠాపురం పోస్టర్ ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ కార్యక్రమం ద్వారా జనసేన అధినేత మొదటిసారి గెలిచి డిప్యూటీ ముఖ్యమంత్రి హోదాలో జరుపుకుంటున్న మొదటి ఆవిర్భావ దినోత్సవం వేడకలు సందర్భంగా జనసేన క్యాడర్ మొత్తం కాలర్ ఎగరేసి పండుగ జరుపుకోవాలని దశాబ్దం యుద్ధం చేసాం – శతాబ్దం వినపడేలా దేశవ్యాప్తంగా, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జనసైనికులు, జనసేన అభిమానులు, కార్యకర్తలు, నాయకులు, వీరమహిళలు పెద్ద ఎత్తున పాల్గొని అంగరంగ వైభవంగా జయప్రదం చేయాలని కోరుతున్నామని తెలిపారు.

## సరుబుజ్జిలిలో దువ్వాడపై జనసేన ఫిర్యాదు...!



శతఘ్ని న్యూస్: శ్రీకాకుళం జిల్లా టెక్కలి నియోజకవర్గంకి చెందిన వైఎస్ఆర్సీపీ ఎమ్మెల్సీ దువ్వాడ శ్రీనివాస్ ఇటీవల ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రివర్యులు నారా చంద్రబాబునాయుడు మరియు ఉప ముఖ్యమంత్రివర్యులు కొణిదెల పవన్ కళ్యాణ్ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను ఖండిస్తూ నేడు ఆమదాలవలస నియోజకవర్గం సరుబుజ్జిలి పోలీస్ స్టేషన్ లో స్థానిక జనసేన మండల పార్టీ అధ్యక్షులు పైడి మురళీ మోహన్ కార్యకర్తలతో కలిసి దువ్వాడ శ్రీనివాస్ పై ఫిర్యాదు చేసి, చట్టపరమైన చర్యలు తీసుకోవాల్సింది కోరారు. వారితో పాటు మండల పార్టీ ఉపాధ్యక్షులు తులగపు ధనుంజయ్, సంఘంశెట్టి తేజేశ్వరరావు, ప్రధాన కార్యదర్శిలు పేడాడ రమణ, బొగ్గు అప్పలరాజు, గొల్లపల్లి శ్రీధర్, సతివాడ రామకృష్ణ, మురాల మిన్నారావు, మండల నాయకులు బాణాన భార్గవ్, గదిలి రమణ, నారాయణ, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవ వేడుకలు

శతఘ్ని న్యూస్: బొబ్బిలి, జనసేన పార్టీ కార్యాలయంలో బొబ్బిలి జనసేన పార్టీ ఇంచార్జి గిరడ అప్పలస్వామి ఆధ్వర్యంలో మహిళా దినోత్సవం వేడుకల్లో భాగంగా మహిళలను పసుపు, కుంకుమ, తాంబూలం, సాలువాతో సన్మానించడం జరిగింది. ఈ కార్యక్రమంలో బొబ్బిలి జనసేన నాయకులు పెద్దింటి మనోజ్ కుమార్, పైలా హరి ప్రసాద్, జనార్ధన్, బొబ్బిలి మండల అధ్యక్షులు సంచాన గంగాధర్, రాజా, రామ కృష్ణ , కూటమి మహిళలు మానస, రామలక్ష్మి, లక్ష్మి, ఈశ్వరమ్మ, గౌరీ, రవణమ్మ, ధనలక్ష్మి, మాధురి, గౌరీ, లక్ష్మి, వరలక్ష్మి, జ్యోతి తదితర మహిళలు పాల్గొనడం జరిగింది.






## కొవ్వూరులో జనసేన నాయకుల సమావేశం..!

శతఘ్ని న్యూస్: కొవ్వూరు నియోజకవర్గం, కొవ్వూరులో మార్చి 14న పిఠాపురంలో జరగబోయే ఆవిర్భావ విజయోత్సవ సభకు సంబంధించిన కార్యక్రమంలో శనివారం కొవ్వూరు ఇంచార్జీ టివి రామారావు, గాయత్రి వేంకటేశ్వరరావు ఆధ్వర్యంలో పార్లమెంటు జనసేన ఇంచార్జ్ మరియు పిఠాపురం సభ ప్రోగ్రాం కమిటీ సభ్యులు అయిన వై శ్రీనివాస్ కొవ్వూరు టోల్ గేట్ దగ్గర ఉన్న టివి రామారావు పంక్షన్ హాలులో నియోజకవర్గ జనసేన ముఖ్య నాయకులతో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా మహిళాదినోత్సవం సందర్భంగా వీరమహిళలను సన్మానించడం జరిగింది. అలాగే, తాడిపూడిలో ప్రమాదవశాత్తు మరణించిన 5 మందికి సంతాపం ప్రకటించి, వారి కుటుంబసభ్యులకు 1,50,000 రూపాయల సహాయం జనసైనికులు అందించాలని తెలియజేయబడింది. ఈ కార్యక్రమంలో కొప్పాక విజయ్ కుమార్, డేగల రాము, సుంకర సత్తిబాబు, అచ్యుత రాయుడు, తేజ, ప్రబాత్, పెరుగు శివ, స్వామి, నాగరాజు, బాలకృష్ణ, రమేష్, శేఖర్, పోలిశెట్టి శివ, రాంబాబు, సురేష్, హరిబాబు, ఉత్తమ రైతు సత్యనారాయణ, వీర మహిళలు తదితర జనసైనికులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు. “ఛలో పిఠాపురం” అనే పోస్టర్ విడుదల చేసి, పిఠాపురం సభను విజయవంతం చేయాలని వై శ్రీనివాస్ జనసేన నాయకులు, జనసైనికులకు దిశానిర్దేశం చేశారు.



## చర్యలు తీసుకోకపోతే ఆమరణ దీక్ష..!

శతఘ్ని న్యూస్: చంద్రగిరి జనసేన పార్టీ ఇన్చార్జ్ దేవర మనోహర్ పర్యావరణ పరిరక్షణ జనసేన పార్టీ సిద్ధాంతమని చెప్పారు. తిరుపతి రూరల్ మండలంలో 36 ఎకరాలు ఓటేరు చెరువు కబ్జాకు గురవుతున్నాయని తెలిపారు. ఈ కబ్జా అంశాన్ని అసెంబ్లీలో శ్రీకాళహస్తి ఎమ్మెల్యే బొజ్జల సుదీర్ రెడ్డి లేవనెత్తారు. బ్రిటిష్ ప్రభుత్వానికి ముందు నుండి ఉన్న ఈ చెరువు అన్యాక్రాంతం అవుతుంటే, రెవెన్యూ మరియు పోలీస్ శాఖలు ఏం చేస్తాయో అన్న ప్రశ్నను మోసారు. 2014లో గవర్నర్ పాలనలో కొందరు అవినీతి అధికారులతో కబ్జాదారులు కలిసి రికార్డులను తారుమారు చేసినట్లు పేర్కొన్నారు. 2019లో నేషనల్ హైవే పనులు ప్రారంభించబడ్డప్పుడు, చెరువు కొంత భాగం రోడ్డుకు పోయిందని, అయితే వారికెందుకు నష్టపరిహారం ఇవ్వలేదని ప్రశ్నించారు. హైవే దారిని ఆనుకుని, కలెక్టరేట్ దగ్గర ఉన్న చెరువును మట్టితో పూడ్చి వేస్తుంటే అధికారులు ఏం చేస్తున్నారో అని నిలదీశారు. ఒక ట్రాక్టర్ మట్టి తరలిస్తే వెంటనే సీజ్ చేసే అధికారులు, ఇంత అన్యాయం జరుగుతుంటే ఎందుకు పట్టించుకోలేదని ఆగ్రహం వ్యక్తం చేశారు. చెరువు పూడ్చడానికి తరలించిన మట్టిని తీసేసి, చెరువును సరిగ్గా ఉంచాలని, సెక్యూరిటీ ఏర్పాట్లు చేసి అక్రమార్కులను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని తెలిపారు. మూడు రోజుల్లో చర్యలు తీసుకోకపోతే, ఆమరణ దీక్షకు దిగుతానని ప్రకటించారు.

